

# చైతన్యరథం



సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

100 ఏళ్ల స్వాతంత్ర్య దేశంగా ఆవిర్భవించే 2047 నాటికి భారతదేశం సూపర్ పవర్‌గా 'ఇండియా, ఇండియన్స్ తెలుగూస్ - విజన్ 2047' పేరుతో భారతదేశం ప్రపంచానికి నాయకత్వం వహించే స్థితికి ఎదగటానికి 5 వ్యూహాల (స్ట్రాటజీస్)తో కూడిన దార్శనిక పత్రాన్ని విడుదల చేశాం. నిర్దిష్ట దార్శనికతతో ప్రపంచానికి నాయకత్వం వహించే స్తోమతను పెంచుకోవాలనే సవాళ్లతో కూడిన లక్ష్యాన్ని పెట్టుకుని భారతదేశం ముందుకు పయనించాలి.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

చంద్రబాబు త్వరలోనే జైలు నుంచి విడుదల కాబోతున్నారు: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

6

## మాజీ మంత్రి బండారుకు బెయిల్

రూ. 25 వేల పూచీకత్తుతో మంజూరు చేసిన మొబైల్ కోర్టు

6

## చంద్రబాబుపై విషం చిమ్మటమే ధ్యేయంగా నీచప్రచారం: వర్ల

6

# రైతుల త్యాగాలు వృథా కావు...



- అమరావతి నిర్మాణం జరిగి తీరుతుంది
- ప్రభుత్వం అడ్డదారిలో వస్తోంది... మనం ధైర్యంగా అన్నింటినీ ఎదుర్కోవాలి
- క్లిష్ట సమయంలో ప్రజల మద్దతు మాకు కొండంత ధైర్యాన్ని ఇస్తోంది
- ఓట్ల విషయంలో ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి...అదే మన ఆయుధం
- అమరావతి నుంచి వచ్చి సంఘీభావం తెలిపిన రైతులతో నారా భువనేశ్వరి

రాష్ట్రానికి రాజధాని ఏర్పాటు కోసం అమరావతి రైతులు చేసిన త్యాగాలు వృథా కావని... అమరావతి నిర్మాణం జరిగి తీరుతుందని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు.
రాజధాని కోసం రైతులు చేసిన త్యాగం గురించి చంద్రబాబు ఎప్పుడూ చెపుతుండేవారిని... ఎప్పటికైనా మీకు న్యాయం జరుగుతుందని భువనేశ్వరి రైతులతో అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాజధాని ప్రాంత మహిళలు, రైతులు పెద్దఎత్తున రాజమహేంద్రవరం తరలివచ్చి భువనేశ్వరికి సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం రాజకీయ కక్షతోనే చంద్రబాబుపై అక్రమ కేసుపెట్టి జైల్లో పెట్టిందని వారు అన్నారు. ధైర్యంగా ఉండాలని, చంద్రబాబు త్వరలో బయటకు వస్తారని భువనేశ్వరికి రైతులు ధైర్యం చెప్పారు.

- మిగతా 2లో..

## ప్రజల సొమ్ముతో ఐ ప్యాక్ సిబ్బంది సోకులు

రూ.274 కోట్ల కుంభకోణంలో ప్రధాన పాత్రధారి జగన్‌రెడ్డే

- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్
- వాలంటీర్లపై పర్యవేక్షణ పేరుతో జిల్లాల వారీగా ఐప్యాక్ సిబ్బంది నియామకం
- త్వరలోనే 'డిజిటల్ కార్పొరేషన్ సొమ్ములు... వైసీపీ సోషల్ మీడియా సోకులు' అనే మరో బాగోతం బయటపెడతాం

5

చంద్రబాబుకు బెయిల్ రాకుండా

## జగన్ కుయుక్తులు



- సీఎంకు ఓటమి భయం పట్టుకుంది
- వచ్చే ఎన్నికల్లో వైసీపీని ప్రజలు తరిమికొట్టాలి
- రాష్ట్రం నాశనమవుతోందన్న బాధలో చంద్రబాబు
- చంద్రబాబుతో ములాఖత్ అనంతరం మీడియాతో మాజీమంత్రి నిమ్మకాయల చిన్నరాజప్ప

4



చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై సుప్రీంలో సుదీర్ఘ వాదనలు

## విచారణ 9కి వాయిదా

4

ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో

## లోకేశ్ సీఐడీ విచారణ 10కి వాయిదా

4

## తక్షణమే చంద్రబాబును విడుదల చేయాలి

అక్రమ అరెస్టును నిరసిస్తూ 21వ రోజూ కొనసాగిన ఆందోళనలు

8



# జగన్‌కు షాక్..!

- టీడీపీ-జనసేన కూటమిదే అధికారం!!
- వామపక్షాలు కూడా కలిస్తే భారీ విజయం
- బీజేపీని కలుపుకుంటే మాత్రం మునిగిపోవటమే
- ఆత్మసాక్షి సర్వేలో వెల్లడి
- గత ఎన్నికల్లో వాస్తవ ఫలితాలకు 95 శాతం దగ్గరగా ఆత్మసాక్షి అంచనాలు

7

# రైతుల త్యాగాలు వృథా కావు...

## అమరావతి నిర్మాణం జరిగి తీరుతుంది: నారా భువనేశ్వరి

రాజమహేంద్రవరం: రాష్ట్రానికి రాజధాని ఏర్పాటు కోసం అమరావతి రైతులు చేసిన త్యాగాలు వృథా కావని... అమరావతి నిర్మాణం జరిగి తీరుతుందని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. రాజధాని కోసం రైతులు చేసిన త్యాగం గురించి చంద్రబాబు ఎప్పుడూ చెప్తుతుండేవారని... ఎప్పటికైనా మీకు న్యాయం జరుగుతుందని భువనేశ్వరి రైతులతో అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాజధాని ప్రాంత మహిళలు, రైతులు పెద్దఎత్తున రాజమహేంద్రవరం తరలివచ్చి భువనేశ్వరికి సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం రాజకీయ కక్షతోనే చంద్రబాబుపై అక్రమ కేసుపెట్టి జైల్లో పెట్టిందని వారు అన్నారు. ధైర్యంగా ఉండాలని, చంద్రబాబు త్వరలో బయటకు వస్తారని భువనేశ్వరికి రైతులు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అమరావతి నిర్మాణం, భూములు ఇచ్చిన రైతుల నేటి పరిస్థితి, ప్రభుత్వ కుట్ర పూరిత చర్యలపై రైతులు మాట్లాడారు. మూడు రాజధానులు అంటూ ప్రభుత్వం రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిందని అన్నారు. రాజధాని కోసం తాము చేస్తున్న పోరాటంలో ప్రభుత్వం ఎన్ని కేసులు, ఇబ్బందులు పెట్టిందో వివరించారు. తనకు అన్నీ తెలుసని... రైతులు ధైర్యంగా నిలబడాలని....మళ్లీ మంచి రోజులు వస్తాయని భువనేశ్వరి అన్నారు. రాజధాని విధ్వంసం కంటే... చంద్రబాబును జైల్లో పెట్టిన ఘటనే తమకు ఎక్కువ బాధ కలిగించిందని రైతులు చెప్పారు. ఈ సందర్భంగా కొందరు ఉద్వేగానికిలోనై కంటతడి పెట్టగా భువనేశ్వరి వారిని ఊరడించారు.



అమరావతి నుంచి ఉదయం బయలు దేరి రాజమహేంద్రవరం వస్తున్న తమను పోలీసులు వీరవల్లి టోల్ గేట్ వద్ద అడ్డుకుని ఇబ్బందులకు గురి చేశారని మహిళలు, రైతులు భువనేశ్వరికి తెలిపారు. సుమారు గంటసేపు రోడ్డుపై బైఠాయించి ఆందోళనా చేసినా కనికరించలేదని మహిళలు అన్నారు. అన్నవరం సత్యనారాయణస్వామి దేవాలయానికి వెళు న్నామని చెప్పిన తర్వాతే తమను అనుమతించారని పేర్కొన్నారు. తాము ఎక్కడికి వెళ్తున్నామో తెలుసు కునేందుకు పోలీసులు తమను అనుసరించా రన్నారు. అమరావతి ఉద్యమం నాటి నుంచి ప్రభుత్వం తమను వేధిస్తూనే ఉందని అన్నారు. చంద్రబాబుపై నమ్మకం తోనే తమ భూములు రాజధానికి ఇచ్చామని రైతులు గుర్తు చేశారు. 3 రాజధానుల నిర్ణయంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరమవడంతో పాటు, రాష్ట్ర ప్రజలు కూడా రాజధాని ఏదో చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారన్నారు.

3 రాజధానులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న తమను ఈ ప్రభుత్వం పెట్టని ఇబ్బందంటూ లేదని భువనేశ్వరి వద్ద మహిళా రైతులు వాపోయారు. రాజధాని ఉద్యమానికి సహకరించి, రెండు బంగారు గాజులు విరాళంగా ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా రైతులు భువనేశ్వరికి గుర్తు చేశారు. మందడంలో రామకోటి స్థూపాన్ని నిర్మిస్తున్నామన్న రైతులు.. రామకోటి రాసే పుస్తకాన్ని భువనేశ్వరికి అందించారు. అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ... రాజధాని రైతుల గొప్పదనం గురించి చంద్రబాబు నాతో ఎప్పుడూ అంటుండేవారు. తనపై నమ్మకంతో రైతులు భూములిచ్చారని చంద్రబాబు గొప్పగా చెప్పుకునేవారు. మీ త్యాగాలు వృథాకావు. మహిళల పట్ల అమానవీయంగా పోలీసులు వ్యవహరిస్తున్నారు. మహిళలు, రైతులను ఇబ్బంది పెట్టినా ధైర్యంగా బయటకు వచ్చి పోరాడుతున్నారు. రాజమహేంద్రవరానికి వస్తుంటే మిమ్మల్ని పోలీసులు చాలా ఇబ్బందులు పెట్టారని తెలిసి బాధేసింది. ఎన్నికల్లో తెలివిగా వ్యవహరించి, ప్రతి ఒక్కరితో ఓటు వేయించాలని కోరుతున్నా.

మీరంతా అండగా ఉన్నందుకు సంతోషంగా ఉంది. మీ రాక మాకు బలాన్ని చేకూర్చుతోంది. వారు అడ్డదారిలో రావడానికి సిద్ధంగా ఉన్నారు...ఎలా వచ్చినా మనం ఎదుర్కోవాలి. ఈ ప్రభుత్వానికి మహిళల శక్తి తెలియడం లేదు. చంద్రబాబు జైల్లో ఉన్నా మానసికంగా ధృడంగా ఉన్నారు. మీరు కూడా ధైర్యంగా ఉండండి. చంద్రబాబు మచ్చలేకుండా బయటకు వస్తారు. గెలిచేందుకు ప్రత్యర్థులు ఎన్నో ఎత్తులు వేస్తారు... వాటిని మనం ఎదుర్కోవాలి' అని భువనేశ్వరి ధైర్యం చెప్పారు. రైతులతో కలిసి భువనేశ్వరి జై అమరావతి అంటూ నినాదాలు చేశారు.















ఒంగోలు టీడీపీ నేతలకు
# ఏపీ హైకోర్టులో ఊరట

అమరావతి: ఒంగోలు టీడీపీ నేతలకు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. అరుగురు టీడీపీ సీనియర్ నేతలకు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. టీడీపీ అధినేత చంద్ర బాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా టీడీపీ పిలుపు మేరకు బంద్‌లో పాల్గొన్న తెలుగుదేశం నేతలపై పోలీసులు సెక్షన్ 307కింద హత్యాయత్నం కేసులు నమోదుచేశారు. పోలీసులు నమోదు చేసి న కేసుపై ముందస్తు బెయిల్ కోసం టీడీపీ నేతలు హైకోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. పిటిషన్ మంగళవారం హైకోర్టులో విచా రణకు రాగా.. బాధితులు తరుపు న్యాయవాది వీవీ లక్ష్మీనారా యణ వాదనలువినిపించారు. ప్రభుత్వంతరపున ప్రభుత్వ న్యాయ వాది వాదనలు వినిపించారు. రాజకీయ కక్షతో బాధితులపై పోలీ సులు కేసు నమోదు చేశారని న్యాయవాది కోర్టుకు తెలిపారు. వైసీపీ నేత ఇచ్చిన ఫిర్యాదు మేరకు అక్రమ కేసులు నమోదు చేశా రని న్యాయస్థానం దృష్టికి లక్ష్మీ నారాయణ తీసుకొచ్చారు. చేతితో కొడితే 307 సెక్షన్ ఎలా వర్తిస్తుందన్న పిటిషనర్ తరుపు న్యాయ వాది ప్రశ్నించారు. న్యాయవాది లక్ష్మీనారాయణ వాదనలతో న్యాయస్థానం ఏకీభవించింది. అరుగురు టీడీపీ నేతలకు ఏపీ హైకోర్టుల ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

## అసైన్డ్ భూముల కేసులో నారాయణ ముందస్తు బెయిల్ పొడిగింపు

అమరావతి: రాజధాని అమరావతిలో అసైన్డ్ భూముల కొనుగోలు కేసులో ఏపీ హైకోర్టులో టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పీ నారాయణకు ఊరట లభించింది. ఆయన ముందస్తు బెయిల్ ను హైకోర్టు మరో రెండు వారాల పాటు పొడిగించింది.

సీఐడీ నమోదు చేసిన ఈ కేసులో ఇప్పటికే నారాయణకు ఉన్న ముందస్తు బెయిల్‌ను పొడిగించాలని అయన తరపు న్యాయవాదులు కోర్టును కోరారు. ఇదే సమయంలో తమకు కొంత సమయం కావాలని ప్రభుత్వం తరపు న్యాయవాదులు కోరడంతో కేసు విచారణను రెండు వారాల పాటు కోర్టు వాయిదా వేసింది. నారాయణతో పాటు రామకృష్ణ హౌసింగ్ యజమాని బాబీ, నారాయణ విద్యాసంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులందరికీ రెండు వారాల పాటు ముందస్తు బెయిల్ ను పొడిగించింది. బాబీతో పాటు నారాయణ సంస్థల ఉద్యోగులు ఆయనకు బినామీలుగా అసైన్డ్ భూములను రైతులను బెదిరించి, కొనుగోలు చేశారని సీఐడీ కేసు నమోదు చేసింది. ఆ తర్వాత భూముల విలువ పెరగడంతో వీరు అయాచిత లబ్ధి పొందారని ఆరోపించింది.

# జూలకంటి బ్రహ్మారెడ్డిపై హత్నాయత్నం కేసు నమోదు దుర్మార్గం

### గొట్టిపాళ్ల సంఘటన సమయంలో తిరుపతిలో ఉంటే కేసు ఎలా పెడతారన్న అచ్చెన్నాయుడు

అమరావతి: పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం గొట్టిపాళ్లలో టీడీపీ కార్యకర్తలపై వైసీపీ దాడి ఘటనకు సంబంధించి పార్టీ ఇంఛార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డిపై హత్యాయత్నం కింద అక్రమ కేసు నమోదు చేయడాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా ఖండించారు. గొట్టిపాళ్ల సంఘటన సమయంలో జూలకంటి బ్రహ్మారెడ్డి తిరుపతిలో ఉంటే ఆయనపై కేసు ఎలా నమోదు చేస్తారని మంగళవారం ఒక ప్రకటనలు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. రాష్ట్రంలో విధ్వంస, అరాచక పాలనకు ఈ అక్రమ కేసు నమోదే నిదర్శనం. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రోద్భలంతోనే పోలీసులు ఈ అక్రమ కేసు నమోదు చేశారు. సెక్షన్ 307 కింద నమోదు చేసిన ఈ కేసులో బ్రహ్మారెడ్డి పేరు చేర్చడం ముమ్మాటికీ రాజకీయ కక్ష సాధింపులో భాగమే. దాడి చేసిన వైసీపీ నాయకులపై నామమాత్రపు కేసులు పెట్టి బాధితులైన టీడీపీ నేతలు, కార్యకర్తలపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేయడం దుర్మార్గం. రాష్ట్రంలో టీడీపీ నేతల పట్ల కక్షసాధింపులే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారు. పోలీసులు చట్టప్రకారం నడుచుకోవాలి. బ్రహ్మారెడ్డి, ఇతర టీడీపీ కార్యకర్తలపై అక్రమంగా నమోదు చేసిన హత్యాయత్నం కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలి. లేనిపక్షంలో ప్రజాపోరాటం తప్పదని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.



# అంగళ్లు కేసులో ఏపీ ప్రభుత్వానికి సుప్రీంలో ఎదురుదెబ్బ

### హైకోర్టు బెయిల్ ఉత్తర్వులపై జోక్యం చేసుకునేందుకు నిరాకరణ

న్యూఢిల్లీ: అంగళ్లు కేసులో ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ ఘటన లో తెదేపా నేతలకు హైకోర్టు ఇచ్చిన బెయిల్ ఉత్త ర్వులపై జోక్యం చేసుకునేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అరు వేర్వేరు పిటిషన్లను జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం కొట్టివేసింది. ఈ కేసులో తెదేపా నేతలకు హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను సుప్రీంకోర్టు సమర్థించింది. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి పేరిట ఆగస్టు 4న అన్నమయ్య జిల్లాలో టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటించారు. అంగళ్లు మీదుగా అయన వెళుతున్నప్పుడు వైకాపా శ్రేణులు కవ్వింపు చర్యలకు పాల్పడడం, తెదేపా కార్యకర్తలు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొన్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో తెదేపా అధినేత చంద్రబాబు సహా ఆ పార్టీకి చెందిన మొత్తం 119 మంది నేతలపై కురబలకోట మండలం ముదివేడు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో కొందరు టీడీపీ నేతలకు హై కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. పలువురు తెదేపా



నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. దీనిపై వారు హైకోర్టును ఆశ్రయించగా... విచారణ అనంతరం కొందరికి బెయిల్ లభించింది. హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్ ఉత్తర్వులపై ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆరు వేర్వేరు పిటిషన్లను దాఖలు చేసింది. తెదేపా నేతలు దేవినేని ఉమామహేశ్వరరావు, చల్లా రామచంద్రారెడ్డి అలియాస్ బాబు, నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిలకు మంజూరు చేసిన బెయిల్‌ను రద్దు చేయాలని కోరింది. చల్లా బాబుకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పిటిషన్లు దాఖలు చేసింది.

**పోలీసులే ఎఫ్ఐఆర్ నమోదు చేసి... పోలీసులే సాక్షులుగా ఉంటారా?**

విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌పై జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం పలు అనుమానాలు వ్యక్తం చేసింది. ఘటన జరిగిన నాలుగు రోజుల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేయడంపై అభ్యంతరం తెలిపింది. పోలీసు అధికారులు గాయపడ్డారని.. ఓ కానిస్టేబుల్ ఫిర్యాదుదారుగా ఉన్నారని ఏపీ ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. స్పందించిన ధర్మాసనం... భద్రత కల్పించే పోలీసులే ఎఫ్ఐఆర్ నమోదు చేసి... వారే సాక్షులుగా ఉంటారా? అని ప్రశ్నించింది. హైకోర్టు బెయిల్ ఇచ్చినందున దీనిలో జోక్యం చేసుకోవడానికి ఏమీ లేదని స్పష్టం చేసింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసి అరు వేర్వేరు పిటిషన్లను కొట్టివేసింది.

# ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై తీర్పు రిజర్వ్

అమరావతి: ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు ముగిశాయి. అనంతరం తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. విచారణ సందర్భంగా టీడీపీ అధినేత తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వర్చువల్‌గా వాదనలు వినిపించారు. అనంతరం సీఐడీ తరఫున ఏజీ శ్రీరామ్ వాదనలు పూర్తి చేశారు. ఆ తర్వాత ఏజీ శ్రీరామ్ వాదనలకు లూథ్రా కౌంటర్ వాదనలు కూడా వినిపించారు. రాజకీయ దురుద్దేశ్యంతో సీఐడీ కేసు నమోదు చేసిందని కోర్టుకు తెలిపారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై వాదనలు ముగిసిన తర్వాత హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.



## నారాయణకు మరో రెండు వారాలు ఊరట

ఇన్నర్ రింగురోడ్డు కేసులో తనపై సీఐడీ నమోదు చేసిన కేసును కొట్టేయాలని, అదే విధంగా తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ టీడీపీ నేత, మాజీ మంత్రి పీ నారాయణ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. ఈ కేసులో నారాయణను అరెస్ట్ చేయవద్దంటూ గతంలో ఇచ్చిన ఆదేశాలను మరో రెండు వారాలు పొడిగిస్తూ నారాయణకు ఊరటనిచ్చింది. కేసు విచారణను ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ఈ నెల 4వ తేదీన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో పాటు విచారణ కు హాజరు కావాలంటూ నారాయణకు సీఐడీ సోమవారం నోటీసులు జారీ చేసింది. దీనిపై అయన హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆరోగ్య కారణాల రీత్యా గుంటూరులో విచారణకు హాజరు కాలేనని, ఇంటివద్దే విచారించేలా సీఐడీని ఆదేశించాలంటూ పిటిషన్‌లో హైకోర్టును కోరారు.









# ప్రజల సొమ్ముతో ఐ ప్యాక్ సిబ్బంది సోకులు

## రూ.274 కోట్ల కుంభకోణంలో ప్రధాన పాత్రధారి జగన్‌రెడ్డే

- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్
- వాలంటీర్లపై పర్యవేక్షణ పేరుతో జిల్లాల వారీగా ఐప్యాక్ సిబ్బంది నియామకం
- ప్రభుత్వ ఖజానా నుంచి వారికి చెల్లింపులు
- ప్రజలసొమ్మును ఐ ప్యాక్ సంస్థకు దోచిపెట్టి పొందిన లబ్ధి ఏమిటో జగన్ రెడ్డి చెప్పాలి
- మూడు సంస్థల్ని ఎఫ్.ఓ.ఏగా చెప్పిన జగన్ సర్కార్..నిబంధనల ప్రకారం టెండర్లు పిలిచిందా?
- రూ.274కోట్ల చెల్లింపులకు అసెంబ్లీ, కేబినెట్ అనుమతి ఉందా?
- రామ్ ఇన్ ఫో సిబ్బంది... ఐ ప్యాక్ సిబ్బంది ఒక్కటేనని ప్రభుత్వానికి తెలియదా?
- ఇలాంటి అనేక ప్రశ్నలపై ముఖ్యమంత్రి తక్షణమే నోరు విప్పాలి
- త్వరలోనే 'డిజిటల్ కార్పొరేషన్ సొమ్ములు... వైసీపీ సోషల్ మీడియా సోకులు' అనే మరో బాగోతం బయటపెడతాం




అమరావతి: ఎవరికీ తెలియకుండా.. ఎంతో తెలివిగా సంవత్సరానికి రూ.68కోట్ల చొప్పున నాలుగేళ్లలో వాలంటీర్లపై పర్యవేక్షణ పేరుతో జగన్‌రెడ్డి రూ.274 కోట్ల ప్రజల సొమ్ము దారి మళ్లించారని, సొంతపార్టీ ప్రచారం కోసం పనిచేస్తున్న ఐ ప్యాక్ సంస్థకు ఆ మొత్తం నిధుల్ని ముఖ్యమంత్రి అప్పనంగా దోచిపెట్టారని టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ స్పష్టంచేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో అయన మంగళవారం పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రూ.274కోట్ల సొమ్ము దారిమళ్లిన వైనాన్ని విలేకరులకు వివరించారు.

వాలంటీర్లపై పర్యవేక్షణ పేరుతో పొలిటికల్ కన్సల్టెన్సీ అయిన ఐప్యాక్(IPAC) సంస్థ సిబ్బందిని రాష్ట్ర వ్యాప్తంగా జగన్‌రెడ్డి సర్కార్ నియమించింది. ఇందుకోసం మూడు షెల్ కంపెనీలను జగన్‌రెడ్డి అండ్ కో ఒక కన్సార్టియంగా ఏర్పరిచారు. ఆ మూడు షెల్ కంపెనీల్లో ప్రధానంగా వ్యవహరించిన కంపెనీకి ప్రభుత్వం నుంచి నేరుగా నిధులు అందించారు. మరలా అవే నిధుల్ని ఐప్యాక్ సిబ్బందికి జీతాల రూపంలో చెల్లించారు. మూడు షెల్ కంపెనీల్లో ముందుండి ఈ వ్యవహారం నడిపిన సంస్థ పేరు రామ్ ఇన్ ఫో. ఆ సంస్థకు జీవో ఇచ్చి మరీ ప్రభుత్వ ఖజానా నుంచి జగన్ సర్కార్ నిధులు చెల్లించింది. ఇలా నాలుగేళ్లలో రూ.274 కోట్లు..అంటే ఏటా రూ.68 కోట్ల చొప్పున చెల్లించిందని విజయ్ కుమార్ తెలిపారు.

### ప్రభుత్వ సొమ్ముతో ఐప్యాక్ సోకులు

తెరచాటున జరిగిన ఈ వ్యవహారం మొత్తం గమనిస్తే ప్రభుత్వ సొమ్ముతో ఐ ప్యాక్ సోకులు అని చెప్పొచ్చు. ఐప్యాక్ అనే సంస్థ అనేక రాష్ట్రాల్లో రాజకీయ పార్టీల కోసం డబ్బులు తీసుకొని పనిచేస్తోంది. అలానే ఏపీలో జగన్‌రెడ్డి సొంత పార్టీ వైసీపీ కోసం క్షేత్రస్థాయి నుంచే పనిచేస్తోంది. అలాంటి సంస్థకు ప్రభుత్వంలో ఉన్నామనే ధైర్యంతో జగన్‌రెడ్డి అండ్ కో అప్పనంగా ప్రజల సొమ్ముని దోచిపెట్టారు. వాలంటీర్లపై పర్యవేక్షణ పేరుతో జిల్లాల వారీగా నియమించిన ఐప్యాక్ సిబ్బందికి ఈ విధంగా చెల్లింపులు చేశారు. ఈ నిధులు చెల్లించడం కోసం ప్రభుత్వం చెప్పిన మూడు షెల్ కంపెనీల్లో ఒక్కటే ప్రధానమైంది. రామ్ ఇన్ ఫో అనే సంస్థ మొత్తం వ్యవహారాలు చక్కబెడుతుంటే, ఉపాధి ఇన్ ఫో టెక్.. మాక్స్ డిటెక్టివ్ సర్వీసెస్ అనే రెండూ సంస్థలు డొల్ల కంపెనీలు. ఐప్యాక్ సిబ్బందికి డిటెక్టివ్ సర్వీసెస్ సంస్థ అయిన మాక్స్ సంస్థకు సంబంధమేంటి? వాలంటీర్లపై పర్యవేక్షణ నిమిత్తం ప్రభుత్వం విడుదల చేసిన జీవోల్లో చాలా స్పష్టంగా ప్రభుత్వ వాలంటీర్లపై పెత్తనాన్ని ప్రైవేట్ కంపెనీలకు అప్పగిస్తున్నట్టు చెప్పారు. ఏ రామ్ ఇన్ ఫో సంస్థకైతే ప్రభుత్వం వాలంటీర్లపై పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించిందో... వారంతా ఐప్యాక్ ఉద్యోగులే. 2020 జూన్ నుంచి ఇప్పటివరకు మొత్తం అసంస్థ ఉద్యోగులని చెప్పబడుతున్న ఐప్యాక్ విభాగం ఉద్యోగులకు రూ.200 కోట్ల వరకు ప్రభుత్వమే చెల్లించింది. ఈ సంవత్సరం చెల్లించాల్సింది కూడా కలిపితే మొత్తం రూ.274 కోట్లు అవుతుందని విజయ్ కుమార్ అన్నారు.

### వాలంటీర్ల పర్యవేక్షణ భాధ్యతను ప్రైవేట్ సంస్థకు అప్పగించడం ముమ్మాటికీ చట్టవిరుద్ధమే

రాష్ట్రంలోని వాలంటీర్లపై పర్యవేక్షణకు.. వారికి శిక్షణ ఇచ్చేందుకు.. ప్రత్యేకంగా ఒక సంస్థను నియమిస్తున్నట్టు.. ఆ సంస్థ ఉద్యోగులు ఇకపై వాలంటీర్లపై నిఘా ఉంచుతారని తెలియచేస్తూ, జూలై 29, 2021 లో ఐఏఎస్ అధికారి అజయ్ జైన్ ఒక జీవో ఇచ్చారు. ఆ జీవో ఇవ్వక ముందే ప్రభుత్వం నోటిమాటగా రామ్ ఇన్ ఫో సంస్థ సేవల్ని వాలంటీర్ల కోసం వినియోగించనున్నట్టు చెప్పింది. 2021లో ఇచ్చిన జీవోకి కొనసాగింపుగా వాలంటీర్లపై పర్యవేక్షణ బాధ్యతల్ని రామ్ ఇన్ ఫో, ఉపాధి ఇన్ ఫొటెక్, మాక్స్ సెక్యూరిటీ డిటెక్టివ్ ఏజన్సీస్ సంస్థలకు అప్పగిస్తున్నట్టు, అందుకోసం రూ.68,62,84,520లు చెల్లిస్తున్నట్టు, ఇదంతా 2020జూన్ నుంచే అమల్లోకి వచ్చినట్టు చెబుతూ పోస్ట్ ఫ్యాక్ట్ జీవో ఇచ్చారు. ఈ వ్యవహారానికి జగన్ సర్కార్ పెట్టిన ముద్దు పేరు ఎఫ్.ఓ.ఏ (ఫీల్డ్ అపరేషన్ ఏజెన్సీ). తమసంస్థకు చెందిన 1061 మంది సిబ్బంది ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నియమించిన వాలంటీర్లపై పర్యవేక్షణ నిమిత్తం నియమింపబడినట్టు రామ్ ఇన్ ఫోసంస్థ తన అధికారిక వెబ్‌సైట్లో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధీనంలో పనిచేస్తున్న వాలంటీర్ల వ్యవస్థపై పర్యవేక్షణ కోసమని చెప్పి, ప్రైవేట్ సంస్థ సిబ్బందిని నియమించడం ముమ్మాటికీ చట్టవిరుద్ధమే. ప్రజల సమాచారం మొత్తం వాలంటీర్ల ద్వారా సదరు ప్రైవేట్ సంస్థకు చేరుతోంది అనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి. ఇదే జరుగుతోందని గతంలోనే మేము అధారాలతో సహా అనేక విషయాలు ప్రజలముందు ఉంచాము.

రామ్ ఇన్ ఫో సంస్థ సిబ్బందిగా చెప్పబడుతున్న ఐప్యాక్ సిబ్బంది సేవల్ని వాలంటీర్లపై పర్యవేక్షణ నిమిత్తం నియమిస్తూ జగన్ రెడ్డి ప్రభుత్వం అధికారికంగా ఇచ్చిన జీవోలకు ముందే కొన్ని జిల్లాల్లో కలెక్టర్లు కొన్ని ఉత్తర్వులు ఇచ్చారు. 30-06-2020న తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి ఇచ్చిన ఉత్తర్వుల్లో చాలా స్పష్టంగా దినేశ్ మోరే అనే రామ్ ఇన్ ఫో సంస్థకు చెందిన అతను జిల్లాలోని వాలంటీర్ల పనితీరుని పర్యవేక్షిస్తారని, అతనికి జిల్లా యంత్రాంగం సహకరించాలని సూచిస్తూ, అదేశాలు ఇచ్చారు. జగన్ సర్కార్ అధికారికంగా 2021 నుంచి రామ్ ఇన్ ఫో సిబ్బందిని వాలంటీర్లపై పర్యవేక్షణ నిమిత్తం నియమించినట్టు జీవోఇస్తే, దానికి ముందే 2020లోనే జిల్లా కలెక్టర్లు ఈ విధమైన ఆదేశాలు ఎలా ఇచ్చారు? అంటే జగన్ సర్కార్ జీవో ఇవ్వక ముందు నుంచే ప్రైవేట్ కంపెనీ సిబ్బందిని వాలంటీర్లపై పెత్తనం చేయడానికి నియమించిందని సుస్పష్టమవుతోంది. ప్రభుత్వం నుంచి ఎలాంటి జీవోలు ఇవ్వకుండానే ప్రైవేట్ సంస్థను క్షేత్రస్థాయిలో రంగంలోకి దింపి, వారి సేవల్ని వాలంటీర్ల సేవలతో అనుసంధానించినట్టు స్పష్టంగా తెలుస్తోందని విజయ్‌కుమార్ విమర్శించారు.

### రామ్ ఇన్ ఫో సంస్థ సిబ్బంది.. ఐ ప్యాక్ సిబ్బంది.. ఒక్కరే

రామ్ ఇన్ ఫో సంస్థ సిబ్బందిగా చెప్పబడుతున్న సిబ్బందిలో ఎక్కువమంది ఐ ప్యాక్ సంస్థలో పనిచేస్తున్నారు. వారిలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ చెప్పిన దినేశ్ మోరే ఒకరు. వీళ్లంతా ఇలా ఒక సంస్థలో ఉంటూ మరో సంస్థలో పనిచేస్తున్నట్టు లింక్డ్ ఇన్ వెబ్‌సైట్ సమాచారం ద్వారా తెలిసింది. దినేశ్ మోరే మాదిరే, చైతన్య.. ప్రవీణ్.. లాంటి వారుకూడా ఉన్నారు. వీరందరి కంటే అగ్రస్థానంలో ఉన్న జయేశ్, పూర్ణ దుర్గ, షర్మిలారెడ్డి, కృష్ణ గోపాల్ ఛత్రాహి, హిమాంతి కుమార్ లాంటి వాళ్లు ఐ ప్యాక్ లో 2018 నుంచే పని చేస్తున్నారు. ఇలా రామ్ ఇన్ ఫో సంస్థ, దాని అనుబంధ సంస్థ అయిన యూనికార్న్ సొల్యూషన్స్ సంస్థలో ఐ ప్యాక్‌లో పనిచేసేవాళ్లంతా ఒక్కటే.

ఐ ప్యాక్ సంస్థకు చెందిన సిబ్బందిని ముందే వాలంటీర్లపై పర్యవేక్షణ నిమిత్తం నియమించిన జగన్ రెడ్డి సర్కార్... అ తరువాత రామ్ ఇన్ ఫో, ఉపాధి ఇన్ ఫో టెక్, మాక్స్ డిటెక్టివ్ ఏజెన్సీ సంస్థలను కన్సార్టియంగా ఏర్పాటుచేసి, ఆ కన్సార్టియానికి వాలంటీర్లపై పర్యవేక్షణ బాధ్యతలు అప్పగిస్తున్నట్టు తరువాత తీరుబడిగా జీవోలు ఇచ్చింది. ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు కూడా చెల్లించేసింది. ఇదంతా ఎక్కడా బయటకు రాకుండా వైసీపీ సర్కార్ చాపకింద నీరులా మొత్తం వ్యవహారం చక్కబెట్టిందని విజయ్‌కుమార్ ఆరోపించారు.

### ప్రజల సొమ్ముని ఐ ప్యాక్ సంస్థకు దోచిపెట్టి.. పొందిన లబ్ధి ఏమిటో జగన్ రెడ్డి చెప్పాలి

మూడు సంస్థల్ని కలిపి ఎఫ్.ఓ.ఏగా చెప్పిన జగన్ సర్కార్.. వాటి సేవల వినియోగం కోసం నిబంధనల ప్రకారం టెండర్లు పిలిచిందా? టెండర్లు పిలిస్తే ఎల్-1, ఎల్-2, ఎల్-3 ఎవరు? రూ.274కోట్ల చెల్లింపులకు అసెంబ్లీ, కేబినెట్ అనుమతి ఉందా? రామ్ ఇన్ ఫో సిబ్బంది...ఐ ప్యాక్ సిబ్బంది ఒక్కటేనని ప్రభుత్వానికి తెలియదా? ప్రభుత్వం జీవో ఇవ్వకుండానే జిల్లా యంత్రాంగం రామ్ ఇన్ ఫో సిబ్బందికి ప్రభుత్వాధికారులు సహకరించాలని ఎలా ఆదేశాలిచ్చింది? అలా ఇవ్వడం నిబంధనలకు విరుద్ధమనితెలిసి కలెక్టర్ స్థాయి అధికారులు ఏ ధైర్యంతో ఆదేశాలు ఇచ్చారు? ప్రభుత్వ ఉద్యోగులు రామ్ ఇన్ ఫో సంస్థ సిబ్బందికి ఎలాంటి సమాచారం అందించారు. అలా అందించిన సమాచారం ఎటుపోయింది.. ఎవరి చేతుల్లోకి వెళ్లింది? ఆ సమాచారం మొత్తం ప్రైవేట్ సర్వర్లలో ఉందా.. లేక ప్రభుత్వ సర్వర్లలో ఉందా? ఈ ప్రశ్నలన్నింటిపై ముఖ్యమంత్రి తక్షణమే నోరు విప్పాలని టీడీపీ డిమాండ్ చేస్తోంది? వాలంటీర్ల సేవల పేరుతో ఒక ప్రైవేట్ సంస్థకు బాధ్యతలు అప్పగించి... అందుకోసం ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు అందించడం ముమ్మాటికీ కుంభకోణమే. కాదని నిరూపించగల ధైర్యం ఈ ప్రభుత్వానికి.. ముఖ్యమంత్రికి ఉందా? రూ.274కోట్ల చెల్లింపుల వ్యవహారంపై ఎలాంటి జీవోలు ఇవ్వకుండా జరపడాన్ని స్కామ్ అనక ఏమంటారు? ఇంత అడ్డగోలుగా జనం సొమ్ముని తన స్వప్రయోజనాలు.. తన పార్టీ ప్రయోజనాల కోసం ధారాదత్తం చేసిన జగన్‌రెడ్డి, ఎక్కడా ఎలాంటి అధారాలు లేని.. తప్పు జరిగినట్టు నిరూపించే రుజువులు లేని స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వ్యవహారంలో చంద్రబాబుని అకారణంగా దోషి ని చేసే ప్రయత్నం చేయడాన్ని ఏమనాలి? ఏమీ లేని దానిలో ఏదో జరిగిందని చెబుతున్న ఈ నీతిమాలిన ప్రభుత్వం .. ప్రజల సొమ్ముని అప్పనంగా ఐ ప్యాక్ ఉద్యోగులకు దోచిపెట్టడాన్ని ఎలా సమర్థించుకుంటుంది?తమ పార్టీ వారిని..వాలంటీర్లుగా..ఐప్యాక్ సిబ్బందిగా చూపుతూ.. వారి సేవల్ని తన పార్టీకి వినియోగించుకుంటూ, జగన్ రెడ్డి ప్రజల సొమ్ముని వారికి దోచిపెట్టి, వారి ద్వారా సేవలు పొందుతున్న ఈవ్యవహారంలో ఇదొక్కటే కాదు..ఇంకా చాలా ఉన్నాయి. వాటిని కూడా త్వరలోనే బయటపెడతాం. ఇప్పుడు ప్రజలకు చెప్పింది ప్రజల సొమ్ముతో ఐ ప్యాక్ సంస్థ చేసిన సోకుల గురించే.. త్వరలో చెప్పబోయేది 'డిజిటల్ కార్పొరేషన్ సొమ్ములు... వైసీపీ సోషల్ మీడియా సోకుల' వ్యవహారం అని విజయ్ కుమార్ తెలిపారు.

# టీడీపీపై జగన్, పేటీఎం బ్యాచ్ విష ప్రచారం: ధారు నాయక్

**వ్యవస్థలను మేనేజ్ చేస్తే మా అధినేత 25 రోజులుగా జైల్లోనే ఎందుకు ఉన్నారని ప్రశ్న**

అమరావతి: జగన్‌మోహన్‌రెడ్డి, అయన పేటీఎం బ్యాచ్ తెలుగుదేశంపై విషం కక్కుతూ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ధారునాయక్ విమర్శించారు. నిన్న మొన్నటి వరకు చంద్రబాబునాయుడు వ్యవస్థలను మేనేజ్ చేశాడని దుష్ప్రచారం చేశారు.

పాలన చేతగాక జగన్‌రెడ్డి తీసుకున్న తప్పుడు నిర్ణయాలపై కోర్టుల్లో ఎదురుదెబ్బ తగిలితే చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేశారని మంగళవారం ఒక ప్రకటనలో ధారునాయక్ మండిపడ్డారు. మానేత వ్యవస్థలను మేనేజ్ చేస్తే స్కిల్ కేసులో రిమాండ్ విధించి 25 రోజులైనా ఎందుకు జైల్లోనే ఉన్నారు? వైకాపా ప్రభుత్వం, సీఐడీ స్కిల్ కేసు క్వాష్ కాకుడదనే దురుద్దేశంతో అబద్ధాలతో కోర్టులను అయోమయానికి గురి చేస్తున్నారు. మంగళవారం సుప్రీం కోర్టులో క్వాష్ పిటీషన్‌పై వాదనలు ముగిసిన దశలో.. ఈ కేసుకు 17ఏ వర్తిస్తుందనే సమయంలో హైకోర్టుకు సమర్పించిన పత్రాలు సుప్రీం కోర్టుకు ఇచ్చేందుకు సమయం కావాలని కోరి తీర్పును వాయిదా వేయించడం న్యాయవ్యవస్థను అపహాస్యం చేయడమే. జస్టిస్ ఈజ్ డిలేయిడ్.. జస్టిస్ ఈజ్ డినైడ్ అన్న న్యాయసూత్రం సీఐడీ తరపున వాదిస్తున్న న్యాయవాదులకు తెలియదా? మా అధినేతను 25 రోజులుగా అన్యాయంగా, అక్రమంగా జైల్లో పెట్టడాన్ని సైతం జగన్‌రెడ్డి కోర్టులను, న్యాయవ్యవస్థను మేనేజ్ చేస్తున్నారని అనుకోవాలా? స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎటు వంటి ఆధారాలు లేకపోయినా సీఐడీ అధికారులు



ఈ కేసును ఏదో ఒక రకంగా లాగి చంద్రబాబు నాయుడిని ఎక్కువ రోజులు జైల్లోనే ఉంచాలని దుర్మార్గపు ఆలోచన చేస్తున్నారు. రాజ్యాంగంపై, న్యాయ వ్యవస్థపై అపార మైన నమ్మకం ఉన్నపార్టీ తెలుగుదేశం. జగన్‌రెడ్డి ప్రభుత్వం, సీఐడీ ఎన్ని కుట్రలు చేసిన చివరికి గెలిచేది న్యాయమే. పదవులు, హోదాల కోసం జగన్‌రెడ్డి ఆడమన్నట్లు ఆడుతున్న అధికారులు రేపు చట్టం ముందు దోషులుగా నిలబడతారనే విషయం గుర్తుంచుకోవాలని ధారు నాయక్ హెచ్చరించారు.

# చంద్రబాబు త్వరలోనే జైలు నుంచి విడుదల కాబోతున్నారు

- పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి
- శ్రేణులకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పిలుపు



మంగళగిరి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడును మంగళవారం రామకుప్పం మండలం నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో అచ్చెన్నాయుడు పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుని అతి త్వరలో జైలు నుండి విడుదల కాబోతున్నారని, అధికార పార్టీ వైసీపీ ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఏమి చేయలేరన్నారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులను ప్రజలకు వివరిస్తూ టీడీపీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న సార్వత్రిక ఎన్నికలకు ఇప్పటినుంచి సిద్ధంగా ఉండి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని విజ్ఞప్తిచేశారు. నారా లోకేష్, చంద్రబాబు నాయుడు సభలకు ప్రజా ఆదరణ చూసి జీర్ణించుకోలేక తప్పుడు కేసులు బనాయించి వారిని మానసికంగా ఒత్తిడికి గురిచేయాలని వైసీపీ ప్రభుత్వం చూస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలు జరుగుతున్న పరిణామాలను క్షుణ్ణంగా గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీకి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మునస్వామి, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి నారాయణ చారి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు కృష్ణ నాయక్, నేతలు రామ్మూర్తి, మనోహర్, జయశంకర్, మహమ్మద్ రఫీ, విశ్వనాథ్, గిరిదాసు, గజేంద్ర, సత్తి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుపై విషం చిమ్మటమే ధ్యేయంగా నీచప్రచారం

- వైసీపీ సోషల్ మీడియా బాధ్యుడు సజ్జల భార్గవ్‌పై చర్యలు తీసుకోవాలని వర్ల డిమాండ్
- సైబర్ క్రైం విభాగానికి ఫిర్యాదు

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబుపై విషం చిమ్మటమే ధ్యేయంగా పెట్టుకున్న వైసీపీ.. నైపుణ్యాభివృద్ధి కేసులో కొత్త మార్గాల్లో ఆయనపై విష ప్రచారం చేస్తోందని,ఇందులో భాగంగానే ఇద్దరు యువతీ యువకుల మధ్య జరిగినట్లుగా కల్పిత ఫోన్ సంభాషణను ప్రజల్లో వ్యాపింపజేస్తోందని పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో మంగళవారం వర్ల రామయ్య విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షనేత చంద్రబాబు అరెస్ట్ ద్వారా ఆయనపై తనకున్న ఈర్ష్య, ద్వేషం, అసూయ, పగ, ప్రతీకారాలను జగన్మోహన్‌రెడ్డి చూపించుకున్నాడన్నారు. సీఐడీ చీఫ్‌ను బెదిరించి.. భయపెట్టి చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్ట్ చేయించి గత 25రోజులుగా రాజమహేంద్రవరం జైల్లో ఉంచడం చాలా దురదృష్టకరం. టీడీపీ అధినేత తప్పు చేశాడు అనడానికి ఈ ప్రభుత్వం వద్ద, సీఐడీ వద్ద ఎలాంటి ఆధారాలు, సాక్ష్యాలు లేవు. అయినా కూడా ఆయన తప్పు చేశాడని ప్రజల్ని నమ్మించడానికి జగన్ రెడ్డి అనుచరులు, అంతేవాసులు.. ముఖ్యంగా ఆయన పార్టీకి చెందిన సజ్జల భార్గవ్‌రెడ్డి.. ఆయన నేతృత్వంలో పనిచేసే వైసీపీ సోషల్ మీడియా, ఐప్యాక్ సహకారంతో తప్పుడు సాక్ష్యాలు సృష్టికి ప్రయత్నిస్తోంది.వైసీపీ సోషల్ మీడియాలో యువతీ యువకుడి మధ్య జరిగినట్లుగా ఫోన్ సంభాషణలకు సంబంధించిన ఆడియో ఒకటి ప్రచారంలోకి వచ్చింది.

దానిలో సదరు యువతీ.. యువకులు మాట్లాడుకుంటూ చంద్రబాబు తప్పుచేశాడు అనేలా వారి సంభాషణల్ని కల్పితంగా సృష్టించిన ఆడియోను వైసీపీ సోషల్ మీడియా వ్యాప్తి చేస్తోందని మండిపడ్డారు. యువతకు చంద్రబాబు అన్యాయం చేశారన్నట్టు.. వైసీపీ సోషల్ మీడియానే అభూతకల్పనలతో ఒక ఆడియోను సృష్టించి సోషల్ మీడియాలో దాన్ని నిస్సిగ్గుగా వైరల్‌చేస్తున్నారు. అవతలివారిని ఇబ్బంది పెట్టడమే తమ లక్ష్యమన్నట్టుగా సైబర్ నేరానికి పాల్పడి మరీ జగన్‌రెడ్డి, ఆయన పార్టీకి చెందిన సోషల్ మీడియా, ఆయన పరివారం పథకం ప్రకారం ఒక విషప్రచారాన్ని జనంలోకి చొప్పించే ప్రయత్నం చేస్తున్నారు. నిరుద్యోగుల్లాగా ఇద్దర్ని నియమించి, వారు మాట్లాడుకున్నట్టుగా సంభాషణల్ని రికార్డ్ చేసి, చంద్రబాబు రూ.371 కోట్లు కొట్టేసినట్టు, యువతలో ఒక అభద్రతా భావం సృష్టించడం ఎంత దుర్మార్గం? వైసీపీ సోషల్ మీడియా నిర్వాహకుడు భార్గవరెడ్డి పాల్పడిన ఈచర్య.. రెండు పార్టీల మధ్య వైషమ్యాలు రాజేయడం కాదా? రెండు వర్గాలు, రెండు కులాల మధ్య విద్వేషాలు పెంచడంకాదా అని వర్ల ప్రశ్నించారు.



చంద్రబాబునాయుడు తప్పుచేసే వ్యక్తి కాదని ప్రపంచవ్యాప్తంగా నిరసనలు.. ధర్నాలు.. దీక్షలు చేపడుతున్నారు. సత్యమేవ జయతే అని రాష్ట్రంతోపాటు, రాష్ట్రేతరంగా జరుగుతున్న ప్రజా ఉద్యమాలను పలుచన చేయడానికి ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడటం ఎంతవరకు సబబని ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నా.వైసీపీ సోషల్ మీడియా పనిగట్టుకొని మా నాయకుడిపై చేస్తున్న విషప్రచారంపై విజయవాడ సైబర్ క్రైమ్ విభాగానికి ఫిర్యాదుచేశాం. మేం ఇచ్చిన ఫిర్యాదు తీసుకోవడానికి అక్కడున్న సబ్ ఇన్స్‌పెక్టర్ కాస్త భయపడ్డారు. ఆయన ముఖంలో ఆ భయం కొట్టొచ్చినట్టు కనిపించింది. సజ్జల భార్గవరెడ్డిపై మేము ఇచ్చిన ఫిర్యాదుపై లోతుగా దర్యాప్తు జరపాలని సైబర్ క్రైమ్ పోలీసుల్ని కోరాం. వైసీపీ సోషల్ మీడియా చేస్తున్న విధంగా మేము ప్రచారం మేం చేస్తే ఊరుకుంటారా? మా పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ, మాజీ మంత్రి, బూతులమంత్రి కంటే ఎక్కువ మాట్లాడారా? మంత్రి రోజా, మాజీ మంత్రి పేర్నినాని మాట్లాడే దానికంటే అతిగా స్పందించారా? పోలీస్ శాఖ చట్టబద్ధంగా నడుచుకోవాలి గానీ ఇలా వ్యవహరించడం సరైన పద్ధతికాదు. మేము ఇచ్చిన ఫిర్యాదుపై వెంటనే చర్యలు తీసుకొని బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని వర్ల డిమాండ్ చేశారు.

చంద్రబాబునాయుడిపై విషప్రచారం చేయడం సూర్యుడిపై ఉమ్మేయడమేనని తెలుసుకోండి. ఆయన్ని అక్రమంగా అరెస్ట్ చేయడం మొదలు.... అవినీతి మరకలు అంటించాలని చేస్తున్న ప్రయత్నాలు అన్నీ అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపడపాలనుకోవటమే. చంద్రబాబుని జైలుకు పంపిన మీ విధానం మీకే బూమ్ రాంగ్ అయ్యింది. ఎందుకు ఈ తప్పు చేశారని ముఖ్యమంత్రిని ఆయన పార్టీ వారే నిలదీస్తున్నారు. మేము ఇచ్చిన ఫిర్యాదుపై పోలీస్ శాఖ వెంటనే చర్యలు తీసుకోవాలి.. వైసీపీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ భార్గవరెడ్డిని, సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న ఆడియోలో మాట్లాడినట్టు చెప్పుకుంటున్న సదరు యువతీ యువకులను కూడా వెంటనే అదుపు లోకి తీసుకొని విచారించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో సీఐడీ సీఎం జగన్ జేబు సంస్థలా మారిపోయింది

### నారా భువనేశ్వరిని కలిసిన మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ

రాజమండ్రి (చైతన్యరథం): తెలుగు దేశం అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరిని టీడీపీ నేత కన్నా లక్ష్మీనారాయణ మంగళవారం రాజమండ్రిలో కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ రాక్షసుడిని పంపించాలని బాబుతో జనసేనాని పవన్ కల్యాణ్ కలిశారని అన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టే పరిస్థితి వచ్చిందని... శాంతి భద్రతలు లేవని.. పూర్తిగా క్షీణించిపోయాయని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో పరిస్థితులను పరిశీలించాలని కోరారు. రాష్ట్రంలో సీఐడీ సీఎం జగన్ జేబు సంస్థలా మారిపోయిందని జైలులో హింస పెట్టి ఆ వీడియోలు చూసి పైశాచిక ఆనందం పొందే వ్యక్తి సీఎం జగన్ అని కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. ఓ



ప్రణాళిక ప్రకారం ప్రతిపక్ష నేతలను బెయిల్ మీద ఉండేలా చేస్తున్నారని, జగన్ ఆర్థిక నేరస్థుడిగా 16 నెలలు జైలులో ఉన్నారని ఈ సందర్భంగా కన్నా లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు.

# మాజీ మంత్రి బండారుకు బెయిల్

### రూ. 25 వేల పూచీకత్తుతో మంజూరు చేసిన మొబైల్ కోర్టు

అమరావతి: టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తికి బెయిల్ మంజూరు అయింది. రూ.25వేల పూచీకత్తుతో గుంటూరులోని మొబైల్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అంతకు ముందు తనను అక్రమంగా అరెస్టు చేశారంటూ బండారు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఏపీ హైకోర్టు ఈ నెల 5వ తేదీకి వాయిదా వేసింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... రెండు కేసుల్లో 41ఏ నోటీసులు ఇచ్చారని కోర్టుకు వివరించారు. నోటీసులు ఇచ్చి... ఎలా అరెస్టు చేస్తారని వాదించారు. అయితే తాము నోటీసులు ఇవ్వలేదని ప్రభుత్వ న్యాయవాదులు కోర్టుకు తెలిపారు.

ఈ క్రమంలో పోలీసులు కోర్టును కూడా పట్టించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అనకాపల్లి జిల్లా వెన్నెలపాలెంలో బండారు ఇంటిని ఆదివారం రాత్రి నుంచి పోలీసులు చుట్టుముట్టినప్పుడు ఆయన సోదరుడు హైకోర్టును ఆశ్రయించి, హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిని కోర్టు విచారణకు స్వీకరించింది. అయితే బండారుకు నోటీసులు ఇచ్చామని రిజిస్ట్రీ ద్వారా న్యాయమూర్తికి పోలీసులు తెలియచేశారు. దీంతో కోర్టు విచారణ చేయలేదు. ఇదే అదనుగా పోలీసులు బండారును అరెస్ట్ చేశారు. నిబంధనల ప్రకారం నోటీసులు ఇస్తే అరెస్ట్ చేయకూడదు. ఎప్పుడు విచారణకు రావాలో పిలవాలి. కానీ పోలీసులు కోర్టును సైతం తప్పుదోవ పట్టించి.. జగన్ రెడ్డి దూషించాడని, మంత్రి రోజాను తిట్టారని కేసులు పెట్టి వందల మంది పోలీసుల్ని మోహరించి మరీ అరెస్టు చేశారు. ఇందు కోసం కోర్టుల్ని సైతం తప్పు దోవ పట్టించారు. తాజాగా ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. పోలీసుల విధానంపై వివరాలతో కౌంటర్ వేయాలని పిటిషనర్‌ను ఆదేశించింది. తదుపరి విచారణను 5వ తేదీకి వాయిదా వేసింది. మంత్రి రోజాపై బండారు సత్యనారాయణ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బడి మంజుల అను మహిళ చేసిన ఫిర్యాదుపై నమోదైన కేసులో ఆయన్ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి జగన్‌ను దూషించారంటూ గుంటూరులోని అరండల్‌పేట ఎస్సై టి.నాగరాజ్ ఇచ్చిన ఫిర్యాదుపై, ఆ పోలీసుస్టేషన్‌లో నమోదైన మరో కేసులో బండారు సత్యనారాయణమూర్తికి సీఆర్‌పీసీ 41ఏ కింద నోటీసులిచ్చారు. అయితే, ఆయన్ను అరెస్టు చేసే క్రమంలో పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్ర వివాదాస్పదమైంది.

# జగన్‌కు షాక్..!

తన మనుషులతో చేయించుకుంటున్న ఫేక్ సర్వేలతో రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చేది తామేనని సొంత మీడియాలో డబ్బా కొట్టుకుంటున్న జగన్ రెడ్డికి షాక్ తగిలే వార్త. వచ్చే ఎన్నికల్లో జగన్ నాయకత్వంలోని వైసీపీ ఓటమి ఖాయమని ఆత్మసాక్షి సర్వేలో వెల్లడయింది. వైనాట్ 175 అని డాంబికాలు ప్రదర్శిస్తున్న వైసీపీ అధినేత జగన్‌కు బిగ్‌షాక్ తగలటం ఖాయమని అత్మసాక్షి సర్వే స్పష్టంచేసింది. ఫేక్ సర్వేలతో మసిపూసి మారేడు కాయ చేస్తున్న జగన్‌కు ఈ సర్వే గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. ఎందుకంటే గత ఎన్నికల సందర్భంగా ఆత్మసాక్షి సర్వే 95శాతం వరకూ వాస్తవ ఫలితాలకు చేరువగా వచ్చింది. అదే ఆత్మసాక్షి ఇప్పుడు వచ్చే ఎన్నికలపై చేసిన సర్వే ఫలితాలను బహిర్గతం చేసింది. టీడీపీ-జనసేన కూటమిగా పోటీచేస్తే ఘన విజయం ఖాయమని తేల్చింది. టీడీపీ విడిగా పోటీ చేసినా ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ వచ్చే అవకాశం ఉందని తెలిపింది. టీడీపీ-జనసేన-బీజేపీ కలిసి పోటీ చేస్తే మాత్రం ఓటమి తప్పదని, అప్పుడు వైసీపీ విజయం సాధిస్తుందని స్పష్టం చేసింది. టీడీపీ-జనసేన-వామపక్షాలు కలిసి రంగంలోకి దిగితే భారీ మెజారిటీ వస్తుందని తెలిపింది. ఈ మేరకు వచ్చే ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో తమ సర్వే ఫలితాల ద్వారా వెల్లడించింది. ఈ మేరకు వచ్చే ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో తమ సర్వే ఫలితాల ద్వారా వెల్లడించింది. హైదరాబాద్ వేదికగా పనిచేస్తున్న ఇండియన్ పొలిటికల్ సర్వే అండ్ స్ట్రాటజీ టీమ్ ఏపీలోని అన్ని ప్రాంతాల్లో శాంపిళ్లు సేకరించి సర్వే నిర్వహించింది.

అత్మసాక్షి సర్వే నాలుగు రకాలుగా నిర్వహించింది. టీడీపీ, వైసీపీ, జనసేన వేర్వేరుగా పోటీ చేస్తే ఫలితాలు ఎలా ఉంటాయి.. టీడీపీ, జనసేన కూటమిగా పోటీ చేస్తే ఎలా ఉంటాయి.. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా పోటీ చేస్తే ఎలా ఉంటాయి.. టీడీపీ, జనసేన, లెఫ్ట్ పార్టీలు కూటమిగా పోటీ చేస్తే ఎలా ఉంటాయి.. అనే ప్రాతిపాదికన అత్మసాక్షి సర్వే వివరాలను ప్రకటించింది.

1: టీడీపీ, వైసీపీ, జనసేన వేర్వేరుగా పోటీ చేస్తే.. టీడీపీకి 86, వైసీపీకి 68, జనసేనకు 6సీట్లు వస్తాయని స్పష్టంచేసింది. 15 స్థానాల్లో మాత్రం పోటాపోటీ ఉంటుందని.. అయితే వీటిలో వైసీపీ 9, టీడీపీ 6 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని తెలిపింది.

2: టీడీపీ, జనసేన కూటమిగా పోటీచేస్తే టీడీపీకి 95 సీట్లు, జనసేనకు 13సీట్లు వస్తాయని.. అప్పుడు వైసీపీ 60సీట్లకు మాత్రమే పరిమితం అవుతుందని అంచనా వేసింది. 7 స్థానాల్లో మాత్రం పోటాపోటీ ఉంటుందని తెలిపింది. టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తే అధికారంలోకి రావడం ఖాయమని అత్మసాక్షి సర్వే స్పష్టం చేసింది.

3: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా పోటీ చేస్తే వైసీపీ లాభపడుతుందని అత్మసాక్షి సర్వే వెల్లడించింది. ఈ మేరకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి 70-75 సీట్లు మాత్రమే వస్తాయని.. వైసీపీకి 98-100 సీట్లు వస్తాయని స్పష్టం చేసింది. 7 స్థానాల్లో మాత్రం పోటాపోటీ ఉంటుందని అంచనా వేసింది.

4: టీడీపీ, జనసేన, లెఫ్ట్ పార్టీలు కూటమిగా పోటీ చేస్తే అత్యధిక స్థానాలు గెలుస్తుందని అత్మసాక్షి సర్వే స్పష్టం చేసింది. వీరి కూటమికి 115-122 సీట్లు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసింది. వైసీపీ 56-58 స్థానాలకు మాత్రమే పరిమితం అవుతుందని తెలిపింది. 4 స్థానాల్లో మాత్రం పోటాపోటీ ఉంటుందని తెలిపింది.

కాగా 2019 ఎన్నికల్లో అత్మసాక్షి సర్వే 95 శాతం నిజమైంది. వైసీపీ 139-142 స్థానాల్లో విజయం సాధిస్తుందని.. టీడీపీ 22-28 స్థానాలకు పరిమితం అవుతుందని, జనసేనకు 0-2 సీట్లు మాత్రమే వస్తాయని గతంలో సర్వేలో వెల్లడించింది. వాస్తవ ఫలితాల ప్రకారం వైసీపీకి 151, టీడీపీకి 23 సీట్లు రాగా జనసేన ఒక్కచోట మాత్రమే విజయం సాధించింది.

### ఈటీజీ సంస్థ ఎవరిది? వైసీపీకి అనుకూలంగా ఎందుకు సర్వే ఇచ్చారు?

ఇక జగన్ చేయించుకుంటున్న బోగస్ సర్వేల విషయాని వస్తే.. టైమ్స్ నౌ ఛానల్‌తో చేసుకున్న ఒప్పందాన్ని అడ్డం పెట్టుకుని ఈటీజీ సంస్థ చేసిన ఫేక్ సర్వేను వైసీపీ ప్రజలపై రుద్దుతోంది. ఏపీ సీఎం జగన్‌కు ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్‌గా ఈటీజీ సంస్థ యజమాని పనిచేస్తున్నారు. ఏపీ ప్రభుత్వం తరపున ప్రతి ఏడాది రూ. 45 లక్షలు జీతభత్యాలు డ్రా చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగి. చంద్రబాబు అక్రమ అరెస్టుతో ప్రజల్లో సానుభూతి పెరుగుతుందన్న అక్కసుతో వైసీపీ మరో ఫేక్ సర్వే విడుదల చేయించింది. తమ చెప్పుచేతల్లో ఉన్న టైమ్స్ నౌ ఛానల్‌తో డీల్‌ను అడ్డం పెట్టుకుని ఈటీజీ సంస్థ చేసిన ఫేక్ సర్వేను ప్రజలపై రుద్దింది. ఎప్పటిలాగానే వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 24 నుంచి 25 ఎంపీ సీట్లు వస్తాయని ఈ సర్వే వెల్లడించింది. కాగా అవినాష్ ఇరగవరపు జీతభత్యాలకు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తమ తొత్తులను అడ్డం పెట్టుకుని సర్వేలు విడుదల చేసి ప్రజలను మాయ చేయాలన్న ఉద్దేశంతో జగన్ ప్రభుత్వం ఉందని.. అసలు అంత భయపడాల్సిన అవసరం ఏమిటని నెటిజన్‌లు ప్రశ్నిస్తున్నారు. ఎందుకంటే వైసీపీ సర్కారు పూర్తిగా అత్మరక్షణలో పడినట్లు కనిపిస్తోంది. ఫేక్ సర్వేలను చూపించి జగన్ అనుకూల మీడియా, వైసీపీ సోషల్ మీడియా ఊదరగొట్టేస్తున్నాయి. చంద్రబాబు జైలుకు వెళ్లారన్న సానుభూతి లేదని.. టీడీపీ అవినీతి చేసిందని ప్రజలు నమ్ముతున్నారని విషప్రచారం చేస్తున్నాయి. వాస్తవ పరిస్థితి మరోలా ఉండటంతో వైసీపీ విడుదల చేయిస్తున్న సదరు సర్వేలను చూసి ప్రజలందరూ నవ్వుకుంటున్నారు. గత మూడు నెలలుగా ఏపీలో ఉన్న పార్లమెంట్ స్థానాల్లో 24 చోట్ల వైసీపీ గెలుస్తుందని టైమ్స్ నౌ చానల్ ఓ సర్వే వివరాలు ప్రతి నెలా వేస్తోంది. గతంలో ఎప్పుడూ వినని.. ఎవరూ పట్టించుకోని.. ఎవరికీ తెలియని ఈటీజీ అనే కంపెనీ పేరుతో సర్వే నివేదిక విడుదల చేస్తోంది. అంటే ప్రసారం చేసేది టైమ్స్ నౌ చానల్.. కానీ సర్వే మాత్రం ఈటీజీది. గతంలో ఈటీజీతో కలిసి టైమ్స్ నౌ ఎలాంటి సర్వేలు చేయలేదు. ఇప్పుడే మొదటిసారిగా చేస్తోంది. ఇదే టైమ్స్ నౌ గతంలో సీ ఓటర్, యాక్సిస్ మై ఇండియా వంటి సుప్రసిద్ధ సంస్థలతోనూ కలిసి సర్వేలు చేసింది. మరి ఇప్పుడు ఈ ఈటీజీ సంస్థ ఎక్కడ నుంచి వచ్చింది. అసలు ఈ సంస్థ ఎక్కడ సర్వేలు చేస్తుంది. వీటి గురించి తెలిస్తే ఎవరైనా నోరెళ్లబెట్టాల్సిందే. ఈటీజీ సంస్థ ఎక్కడో ఢిల్లీలో పుట్టలేదు. తాడేపల్లి ప్యాలెస్‌లో పుట్టింది. హైదరాబాద్ లోని శేరిలింగంపల్లి సందుల్లో రిజిస్టర్ అయింది. వైసీపీకి పాతిక పార్ల మెంట్ సీట్లు వస్తాయని సర్వేలు ప్రకటిస్తున్న ఈటీజీ సంస్థను యోగి స్ట్రాటజీస్ ఎల్‌ఎల్పీ, విదుర కన్సల్టింగ్ కంపెనీలు నడిపిస్తున్నాయి. ఈటీజీ కంపెనీని నడిపిస్తున్న పై రెండు కంపెనీల డైరెక్టర్, తాడేపల్లి ప్యాలెస్‌లో జీతగాడైన అవినాష్ ఇరగవరపు జగన్ రెడ్డి కోసం సర్వే కంపెనీని ఏర్పాటు చేసి..ఇలా పాతికకు పాతిక సీట్లు వస్తాయని ప్రజల్ని నమ్మించేందుకు పెయిడ్ సర్వేలను ప్రజల మీదకు వదిలేస్తున్నారు. ఎన్నికల సర్వేల్లో ఈటీజీ సంస్థకు ఎలాంటి గత చరిత్రా లేదు. అసలు ఉద్యోగులు లేరు. సర్వేలు చేసే సామర్థ్యం లేదు. జనంలోకి వెళ్లే ఉద్యోగులే లేరు. మరి సర్వేలు ఎలా చేస్తుంది. తాడేపల్లి ప్యాలెస్‌లో పేపర్లు రెడీ చేసుకుని, కావాల్సిన అంకెలు వేసుకుని దాన్నే సర్వేగా నమ్మించేందుకు అవసరమైన సరంజామాను సిద్ధం చేసుకుని జాతీయ మీడియా వద్దకు వెళతారు. ఆయన అసలు ప్రభుత్వ ఉద్యోగి కాదు. కానీ జగన్‌రెడ్డి సీఎం అవగానే ఆయనకు సీఎంవోలో పోస్టింగ్ ఇచ్చారు. ఆయన కోసం ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ అనే పదవి సృష్టించారు. ఆయన జీత భత్యాలు, అలవెన్స్ లు కేబినెట్ మినిస్టర్ కన్నా ఎక్కువ. మార్గదర్శి, తో పాటు టీడీపీపై అక్రమ కేసులు పెట్టి వాటిని మేనేజ్ చేయడంలోనూ.. ఎగ్జిక్యూటివ్ గా వ్యవహరిస్తూంటారు. ఢిల్లీలో సీఐడీ చీఫ్ ప్రెస్ మీట్ ఏర్పాట్లు చేసింది కూడా ఈ అవినాషే కావటం గమనార్హం. ప్రజాధనంతో ప్రభుత్వ ప్రతిష్ట పెంచుకునేందుకు టైమ్స్ నౌ ప్రసారాల సమయాన్ని జగన్ ప్రభుత్వం కొనుగోలు చేసింది. అయితే ప్రభుత్వానికి అనుకూలంగా దిక్కూ మొక్కూ లేని సంస్థ, ఊరూపేరూ లేని నివేదికలతో సర్వేలను ఇస్తే టైమ్స్ నౌ ఎందుకు ప్రకటిస్తుంది అనే సందేహం చాలా మందికి రావొచ్చు. కానీ ఇక్కడ అసలు విషయం ఉంది. జగన్ ప్రభుత్వం ఏర్పడగానే టైమ్స్ నౌతో పాటు మరికొన్ని జాతీయ మీడియా కంపెనీలకు ప్రజాధనం దోచి పెట్టారు. జగన్ రెడ్డి ఇమేజ్‌ను పెంచే పేరుతో టైమ్స్ నౌకు ఏటా రూ. ఎనిమిదిన్నర కోట్లు చెల్లించేందుకు ఒప్పందం చేసుకున్నారు. ఈ సర్వేలన్నీ అందులో భాగమే. అందుకే టైమ్స్ నౌ కూడా ఇది తమ సర్వే అని చెప్పుకోవడం లేదు. ఈటీజీ పేరుతోనే నడిపించేస్తోంది. ప్రజాధనాన్ని దోచి పెట్టి .. ఓ మాఫియాలాగా సర్వేల్ని సైతం తారుమారు చేస్తూ.. జగన్ రెడ్డి ప్రజల్ని మోసం చేద్దామనుకుంటున్నాడు. కానీ ప్రజలు జగన్ రెడ్డి కంటే తెలివైన వాళ్లు అని నిరూపించే సమయం దగ్గరకు వచ్చేసింది.

# పెడన సభలో రాళ్ల దాడికి ప్రభుత్వం కుట్ర..

## - పవన్ సంచలన వ్యాఖ్యలు

మచిలీపట్నం: కృష్ణా జిల్లా పెడనలో జరగనున్న జనసేన సభలో రాళ్ల దాడికి ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం జరిగే పెడన సభను అడ్డుకునేందుకు నేరగాళ్లను దింపారనే సమాచారం తమకు ఉందన్నారు. పబ్లిక్ మీటింగ్‌లో రాళ్ళ దాడి చేసి గొడవ చేయాలని ప్లాన్ చేశారంటున్నారన్నారు. తమ పెడన సభలో గొడవలు సృష్టిస్తే.. సహించబోమని హెచ్చరించారు. జరిగే పరిణామాలకు సీఎం, డీజీపీ, ఇతర అధికారులు బాధ్యత వహించాలన్నారు. టీడీపీ, జనసేన పొత్తును విచ్ఛిన్నం చేయాలని కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాళ్ల దాడి జరిగినా, క్రిమినల్స్ ఎటాక్ చేసినా.. ప్రభుత్వం, డీజీపీలదే బాధ్యత అని అన్నారు. జిల్లా ఎస్పీలు, పోలీసులు అప్రమత్తంగా ఉండాలని జనసేనాని విజ్ఞప్తి చేశారు.

### కంట తడి పెట్టిన పవన్..

దివ్యాంగులు, బధిర చిన్నారులను చూసి పవన్ కళ్యాణ్ కంట తడి పెట్టారు. కృష్ణాజిల్లా మచిలీపట్నంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో దివ్యాంగులు చెబుతున్న సమస్యలను వేదిక కిందకు వచ్చి విన్నారు. దివ్యాంగుల సమస్యలు వింటే కన్నీరు వస్తుంది. ప్రభుత్వాలు గొప్పగా వారి గురించి చెబుతాయి.. కానీ వారి బాధలు పట్టించుకోరు. సర్టిఫికెట్లు కావాలంటే నెలల తరబడి నిరీక్షించాల్సిన దుస్థితి. అడిగితే... అధికారులు, సిబ్బంది కూడా చులకనగా మాట్లాడుతున్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టం తరహాలో విభిన్న ప్రతిభావంతులను కించపరిస్తే.. శిక్షించేలా చట్టం చేస్తాం. బధిరులను అపహాస్యం, అవహేళన చేసినా, కఠిన చర్యలు తీసుకునేలా దేశం మొత్తం అమలు చేయాలి. దివ్యాంగులు నా కుటుంబ సభ్యులు.. వారికి మంచి జరిగేలా నేను కృషి చేస్తా. భవన నిర్మాణ కార్మికుల కోసం డొక్కా సీతమ్మ కేంద్రాలు పెట్టాం. అదే విధంగా వీరి కోసం కూడా ఒక కార్యక్రమం జనసేన చేపడుతుంది. డాక్టర్స్ సెల్ ఆధ్వర్యంలో కూడా అవసరమైన సాయం అందిస్తాం." అని పవన్ వెల్లడించారు.

### చేనేతలకు అండగా ఉంటా..

చేనేత కార్మికులు పవన్‌ను కలిసి తమ సమస్యలు ఏకరువుపెట్టారు. పెడన చేనేత కార్మికుడు లోక్‌నాథం మాట్లాడుతూ.. మా జీవనం చాలా కష్టంగా మారింది. అప్పుల బాధతో నా కొడుకు, కోడలు ఆత్మహత్య చేసుకున్నారు. మగ్గం వర్కులకు ఆదరణ లేక అవస్థలు పడుతున్నాం. నేను, నాభార్య అనారోగ్య కారణాలతో ఇబ్బందులు పడుతున్నాం. చేనేత కార్మికులు ఉపాధి కోసం దినసరి కూలీలుగా మారుతున్నారు. జగన్ ఏడాదికి 24వేలు ఇచ్చి, 75 వేల రూపాయలు నిలిపివేశారు. చేనేత కార్మికులను ఆదుకుని, భరోసా కల్పించాలని కోరారు.

చేనేత కార్మికుల సమస్యలపై పవన్ స్పందిస్తూ.. జనసేనకు కులాల మీద చాలా సమగ్రమైన అవగాహన ఉందన్నారు. చీరాలలో పెరిగినప్పుడు అక్కడ పేరాలలో చేనేత మగ్గాలు ఎక్కువ అని... వర్షం వచ్చినప్పుడు మగ్గంలోకి నీరు వెళ్లి ఇబ్బందులు పడేవారని తెలిపారు. చేనేత కార్మికులు నేడు దయనీయమైన స్థితిలో ఉన్నారన్నారు. మగ్గం నేసినా కూడా డబ్బులు రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. మహిళలకు అయితే చెప్పుకోలేని సమస్యలు వస్తాయన్నారు. చేనేతను బతికించుకోవాలనే తపన దేశంలో అందరికీ ఉండాలని చెప్పుకొచ్చారు. తాను కూడా చేనేత ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటానని ప్రకటించానని తెలిపారు. కళానైపుణ్యం, కష్టంతో వారు కళాఖండాలు సృష్టిస్తారన్నారు. లోక్‌నాథం వంటి వారిని చూసి తన గుండె బరువెక్కుతోందన్నారు. చేనేత కార్మికులకు జనసేన అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సహకార సొసైటీలను కూడా ఈ ప్రభుత్వం చంపేసిందని మండిపడ్డారు. ఏడాదికి 70 వేలు తీసేసి.. 24 వేలకు తీసుకువచ్చారన్నారు. ఉత్పత్తి కులాల అభివృద్ధిని తాను కోరుకుంటానన్నారు. వారికి ఆకలి చావులు ఉండకూడదని.. లాభదాయకంగా ఉండాలనేది తన ఆకాంక్షగా చెప్పుకొచ్చారు. జనసేన, టీడీపీ సంకీర్ణ ప్రభుత్వం వచ్చాక, చేనేతకు మంచి రోజులు వస్తాయని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.



# రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ

## వైసీపీ ఈ నాలుగున్నరేళ్లలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప సాధించిదేమి లేదు

## మండిపడ్డ టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష

శ్రీకాకుళం(చైతన్యరథం): రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తుందని, ప్రతిపక్షాల్ని ఉక్కు పాదాలతో పోలీసులు అనగదొక్కుతున్నారని, ప్రశ్నించే వాళ్లను తప్పుడు కేసులతో బెదిరించాలని చూస్తున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పలాస నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ గౌతు శిరీష ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో అరాచకం పెరిగిపోయిందని, ప్రశ్నిస్తున్న వారిపై దాడులకు పాల్పడటం, అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. నాలుగున్నరేళ్ల జగన్ పరిపాలనలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప సాధించిదేమి లేదన్నారు. ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని అనేక కారణాలతో జైల్లో పెట్టి హింస్తున్నారని అన్నారు. సామాన్య ప్రజల్లో సైతం పెద్దఎత్తున ఈ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, అడ,మగ తేడా లేకుండా రోడ్డుపైకి వచ్చి పోరాటం చేసేందుకు సిద్ధమైయ్యారని అన్నారు. రాష్ట్రంలో నడుస్తున్న రాజారెడ్డి రాజ్యాంగానికి ప్రజలే చరమగీతం పాడే రోజు దగ్గరలో నే ఉందన్నారు. రాష్ట్రంలోని వ్యవస్థలు సీఎం జగన్ జేబు సంస్థలుగా మారాయన్నారు. మరో ఆరు నెలల్లో జరగబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖయామని అవినీతికి పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

# తక్షణమే చంద్రబాబును విడుదల చేయాలి

**- అక్రమ అరెస్టును నిరసిస్తూ 21వ రోజూ కొనసాగిన ఆందోళనలు -**







అమరావతి చైతన్యరథం: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ టీడీపీ శ్రేణుల ఆందోళనలు 21వ రోజు మంగళవారం కూడా కొనసాగాయి. చంద్రబాబు వెంటనే విడుదల కావాలని కోరుకుంటూ అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండలో మారెమ్మ ఆలయంలో 101 టెంకాయలు కొట్టి, ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. శింగనమల నియోజకవర్గం నార్పలలో రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటీ సభ్యుడు ఆలం నరసానాయుడు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇంఛార్జ్ బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో రావులపాలెంలో వినూత్న నిరసన తెలిపారు. రాక్షస పాలనను అంతమొందించాలని మహిసాసురవర్ధిని రూపంలో అమ్మవారిని కోరుకున్నారు. సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష చేపట్టారు. అద్దంకి నియోజకవర్గం సంతమాగులూరులో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పుట్టావారిపాలెం అడ్డరోడ్డు జంక్షన్ నుంచి కామేపల్లిలోని ఎన్టీఆర్ విగ్రహం వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. పెదకూరపాడులో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ వినూత్నంగా నిరసన తెలిపారు. చేతులకు సంకెళ్లు వేసుకొని నిరసన వ్యక్తం చేశారు. విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ఆధ్వర్యంలో తలకిందులుగా నిరసన వ్యక్తం చేశారు. పెద్దాపురం నియోజకవర్గం చాళుక్య కుమార రామ భీమేశ్వరస్వామి దేవాలయం వద్ద గోదావరిలో జలదీక్ష చేపట్టి నిరసన తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలో ఇన్‌చార్జ్ ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో చెవిలో పూలు పెట్టుకొని దీక్షలో పాల్గొన్నారు. పెనమలూరు నియోజకవర్గం పోరంకి సీతాపురం కాలనీలో బోడె ప్రసాద్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నాయకులు తిరుపతిలో ర్యాలీ నిర్వహించారు. తిరుపతి టౌన్ క్లబ్ ఎన్టీఆర్ సర్కిల్ నుండి పాదయాత్ర నాలుక్కాళ్ల మండపం వరకు ర్యాలీ నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లాలో నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రీకాకుళంలోని జిల్లా టీడీపీ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ మీదుగా అంబేద్కర్ విగ్రహం ర్యాలీ చేపట్టారు. నిరసన కార్యక్రమాలలో పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాలవ శ్రీనివాసులు, కిమిడి కళా వెంకటరావు, నక్కా అనంద్ బాబు, ఎంఏ షరీఫ్, బోండా ఉమామహేశ్వరరావు, రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి, పీతాని సత్యనారాయణ, కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత, పార్లమెంట్ అధ్యక్షులు బుద్దా నాగజగదీష్, గన్ని వీరాంజనేయులు, కొనకళ్ళ నారాయణ, నెట్టెం రఘురాం, తెనాలి శ్రావణ్ కుమార్, జీవి ఆంజనేయులు, నూకసాని బాలాజీ, బీకె పార్థసారథి, గొల్లా నరసింహాయాదవ్, పులివర్తి నాని, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గంటా శ్రీనివాసరావు, గణబాబు, వేగుళ్ళ జోగేశ్వరరావు, నిమ్మల రామనాయుడు, మంతెన రామరాజు, గద్దె రామ్మోహన్ రావు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయస్వామి, నియోజకవర్గ ఇన్‌చార్జులు, రాష్ట్ర, మండల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


























# సంక్షోభాలు, కుట్రలు, కుతంత్రాలకు ఆదరని, బెదరని పార్టీ తెలుగుదేశం!

విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారకరామారావు నీతి, నిజాయితీ, నిబద్ధతతో తెలుగుదేశం పార్టీని స్థాపించారు.తెలుగు జాతిని ఉద్ధరించడానికి ఉద్భవించిన కాంతి పుంజం తెలుగుదేశం. ఎన్టీఆర్ ఆవేశంలో నుంచి,సామాన్య ప్రజల ఆకలి, ఆవేదన, ఆక్రందనల మధ్య పురుడు పోసుకొన్న పార్టీ. సమున్నత అదర్శానికి నిబద్ధతగా, నాలుగు దశాబ్దాలకుపైగా ప్రజాజీవనంలో సచ్ఛీలతకు, విలువలకు, ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి గొడుగు పట్టిన పార్టీ తెలుగుదేశం. పేదలకు కూడు, గుడ్డ, నీడ కల్పించి కార్మిక, కర్షకుల సంక్షేమమే లక్ష్యంగా విద్య, వైద్య, ఉపాధి రంగాల వారికి ఎన్నో అవకాశాలు కల్పించి, అవినీతి, అక్రమాలపై ఉక్కు పాదం మోపి, తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని పరిరక్షించిన పార్టీ తెలుగు దేశం, పాలనలో నూతన ఆవిష్కరణలు, సంస్కరణలతో సమర్ధ నాయకులతో సమర్ధ పాలన అందించి తెలుగు ప్రజల అభివృద్ధికి అకుంఠిత దీక్షతో పాటుపడిన పార్టీ. తెలుగుదేశం పార్టీ స్థాపించిన ఎన్టీఆర్ భౌతికంగా మన ముందు లేకపోయినా, తెలుగుదేశం ప్రతి సారి అధికారంలోకి రాలేక పోయినా తెలుగుదేశం ముద్ర రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగు నే నేలపై వికసిస్తూనే వుంది. రాజకీయ కుట్రలు, మానసిక దాడులు,అక్రమ కేసులు తట్టుకొని నిలబడిన పార్టీ. నదిలా నిండుగా పారే గుణాన్నినింపుకొన్న తెలుగుదేశం పార్టీ బలాన్ని కొందరు తక్కువగా అంచనా వేస్తూ, చులకనగా మధం ఎక్కిమాట్లా డుతున్నారు. రాజకీయాలలో విలక్షణ రాజకీయ పక్షంగా గుర్తింపు తెచ్చుకొన్నది తెలుగు దేశం. 40 ఏళ్లకు పైగా తెలుగుదేశం ప్రస్తానంలో ఎన్నో ఆటుపోట్లు, ఎన్నో సంక్షోభాలు, కుట్రలు, కుతంత్రాలు, తట్టుకొని సమున్నతంగా నిలబడిన పార్టీ. తెలుగుదేశం పార్టీని అంత మోందించడానికి చెయ్యని కుట్రలు, కుయుక్తులు, కుమ్మక్కులు లేవు. సంక్షోభం ఎదురైనప్పుడల్లా రెట్టింపు బలంతో ప్రజలకు చేరువై బలపడింది తప్ప కుట్రలకు, కుమ్మక్కులకు, సంక్షోభాలకు అదరని,బెదరని పార్టీ. ఒక రాజకీయ పార్టీకి ఎన్ని గడ్డు పరిస్థితులు రాకూడదో అన్ని గడ్డు పరిస్థితులు వచ్చినా నిలదొక్కుకున్న పార్టీ. అధికారంలో వున్నా, లేకున్నా ప్రజల తరపున తన భాధ్యతను నిర్వహిస్తున్నది. పార్టీ అవిర్భావం నుండి అనేక మంది నాయకులు యోధాన, యోధులు పార్టీని వీడినా బెదరని పార్టీ. తెలుగుదేశాన్ని ఫినిష్ చేస్తామంటూ ప్రగల్భాలు పలికిన వారే ఫినిష్ అయ్యారు తప్ప తెలుగు దేశాన్ని ఏమి చెయ్యలేక పొయ్యారు.నేడు ఒక బచ్చా, ఫాసిస్టు ముఖ్యమంత్రి అయి పార్టీ అధ్యక్షుడు చంద్రబాబుపై అక్రమ కేసుపెట్టి తాత్కాలిక రాక్షసానందం పొందుతున్నారు. పోలీసులు కూడా తమకు అలవాటు అయిన పద్దతిలో చట్టాలకు సమాధి కడుతున్నారు. ఏదో రకంగా చంద్రబాబుపై అవినీతి బురద జల్లాలన్న జగన్ రెడ్డి ఉన్మాద ఆలోచనతో చట్టాలను చట్టబండలు చేసే కుట్రలకు తెరతీశారు. కానీ కుట్రలకు, కుతంత్రాలకు భయపడే పార్టీ కాదు తెలుగు దేశం. ఎనిమిదేళ్ల పాలనలో ఎన్టీఆర్ తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకుడిగా, విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా,ప్రస్తుత ఏ.పి ప్రతి పక్షనాయకుడుగా ఉన్న చంద్రబాబు నాయుడు ఏనాడు రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజాప్రయోజనాలు విస్మరించలేదు. రాజీపడలేదు. ఏనాడూ అవసరాల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టలేదు.అవినీతికి పాల్పడలేదు. తొమ్మిదేళ్లు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, విభజన అనంతరం అయిదేళ్లు నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా తన జీవితాన్ని దారపోశారు, ఎన్నడూ అవినీతి మరక అంటని చంద్రబాబుకి అవినీతి మరక అంటించాలని చూస్తున్నాడు ఈ నీచపు, ఆర్థిక వుగ్రవాది జగన్ రెడ్డి. 45ఏళ్ల రాజకీయ జీవితంలో అవినీతి మచ్చలేదు. అయినా జగన్‌రెడ్డి చంద్రబాబును అవినీతి పరుడుగా, శత్రువుగా పరిగణిస్తూ ఆయనపై పగ, ప్రతీకారంతో రగిలిపోతూ అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయించి తన కక్షతీర్చుకొన్నాడు

ప్రపంచ ప్రజలకు కూడా తన సమున్నత వ్యక్తిత్వంతో తన విలక్షణ వ్యవహార శైలితో తెలుగుజాతి ఒకటి వున్నదని, దానికి గతమెంతో ఘనమైన చరిత్ర ఉందని ఎలుగెత్తి చాటింది తెలుగుదేశం పార్టీ. రాజకీయాలలో ఆధునికతకు, వాస్తవికతకు, అంతర్జాతీయ కరణకు ప్రతిబింబం చంద్రబాబు. ఆయన తెచ్చిన సంస్కరణలు అంతర్జాతీయంగా, ప్రతిష్ఠ తెచ్చిపెట్టాయి. సంస్కరణలు అమలుతో ఆధునిక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ పటంలో ఆయన తెచ్చిన గుర్తింపును, ఆయన పాలనను ఇప్పుడు ప్రజలు ప్రధానంగా చెప్పుకొంటున్నారు. రాజకీయంగా ఎన్టీఆర్ తెలుగుజాతికి ప్రపంచ గుర్తింపు తెస్తే ఆధునిక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు అంతర్జాతీయ గౌరవం తెచ్చారు. టెక్నాలజీకి,ఐటీకి పెద్ద పీటవెయ్యడం, విద్య, విజ్ఞానాల కేంద్రంగా హైదరాబాద్ నగర రూపురేఖలు మారడానికి ఆయన దూరదృష్టి ఫలితమే. సిద్ధాంతాలను, ఆర్థిక విధానాలను,అభివృద్ధి రాజకీయాలను నమ్ముకున్న దేశ స్థాయి నేతలలో అగ్రగణ్యుడు చంద్రబాబు. తెలుగుదేశాన్ని ఎన్టీఆర్ మరణాంతరం కూడా అంతే స్థాయిలో నిలబెట్టడం చంద్రబాబు సాధించిన అపూర్వ ఘనత. రాజకీయంగా ఎన్టీఆర్ రాష్ట్రానికి, తెలుగుజాతికి ఎంతటి ప్రాముఖ్యత, ప్రాభవం తెచ్చారో,అభివృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు అంతే గుర్తింపు తెచ్చారు. ఎన్టీఆర్ వేసిన పునాదిపై చంద్రబాబు తెలుగుదేశం పార్టీ సౌధాన్ని చెక్కు చెదరకుండా పటిష్టంగా నిర్మించారు. ఆంధ్రప్రదేశ్ ఆధునిక రాష్ట్రంగా అగ్రభాగాన నిలబడింది అంటే అది తెలుగుదేశం వేసిన బలమైన పునాదులు అనే చెప్పాలి. తన వినూత్న విధానాలతో, కార్యక్రమాలతో, విలువలతో కూడిన రాజకీయాలతో రాష్ట్రప్రయోజనాలు కాపాడటానికి, రాష్ట్రాన్ని ప్రత్యేక స్థానంలో నిలబెట్టడానికి నిరంతరం శ్రమించింది తెలుగుదేశం పార్టీ. చంద్రబాబు అక్రమ కేసులో జైలుకు వెళ్లిన తరవాత ఆయన గొప్పతనం బయట పడింది. ఆయన రాష్ట్రానికి చేసిన మేళ్లు బయటకి వస్తున్నాయి. ఐటీ ఫలితాలు అనుభవించే లక్షల మంది వారి గుండెలలో చంద్రబాబు కృషి ఏంతో దాగి వుంది. దాదాపు నలభై దేశాలలో ఐటీ రంగంలో ఉద్యోగాలు పొంది అత్యున్నత జీవన ప్రమాణాలతో జీవిస్తున్న లక్షలాది మంది యువతీ యువకులు వీధుల్లోకి వచ్చి చంద్రబాబు తమకు చేసిన మేలు గురించి గొప్పగా, గర్వంగా చెప్పడం విశేషం. నీ కోసం మేము వున్నాము అంటూ ఐటీ ఉద్యోగులు గర్జించారు. నిజంగా మాజీ ప్రధానులు జవహర్ లాల్ నెహ్రు, రాజీవ్ గాంధీల తర్వాత భారతదేశంలో మరే రాజకీయనాయకుడికి కూడా ఇంత గౌరవం దక్కలేదు.జగన్ రెడ్డి చంద్రబాబుకు అవినీతి మరక అంటించాలని చూస్తే ఆయన చేసిన ఏమిటో బయటకు వచ్చింది.

ఆంధ్రప్రదేశ్‌ను చంద్రబాబు తల ఎత్తుకొనేలాగా పాలన చేశారు తప్ప, తల దించుకొనేలా చేయలేదు. ఏడు పదులు దాటిన వయస్సులో కూడా ప్రజలకు, రాష్ట్రానికి ఏదో చేద్దామన్న తపన తప్ప,అధికారం కోసమో, తన కుటుంభం కోసమో, స్వార్ధ రాజకీయాలపై పోరాటం చెయ్యడం లేదు. తెలుగుదేశం పార్టీకి దేశ వ్యాప్త గుర్తింపు ఉంది. రాష్ట్ర ప్రతిష్టను జాతీయంగానే కాక అంతర్జాతీయంగా ఇనుమడింప జేసి ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి నిరంతరం కృషి చేసిన పార్టీ. సమర్ధవంత మైన, ఆదర్శవంత మైన పాలన అందించి రాష్ట్రాభివృద్ధికి అంకిత భావంతో అహర్నిశలు పాటు పడ్డ పార్టీ. అధికారం లేకున్నా ప్రజాసేవలో ముందుండి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేసిందే తప్ప అధికారాన్ని స్వార్ధ ప్రయోజనాలకు ఉపయోగించుకోలేదు. మొదటినుండి లక్షలాది కార్యకర్తలే పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తున్నారు.పార్టీ ప్రతి అడుగులోనూ కార్యకర్తల కృషి దాగివున్నది. ప్రజా ప్రయోజనాలే పరమావధిగా, పేదల శ్రేయస్సే ధ్యేయంగా నాలుగు దశాబ్దాలకుపైగా సాగుతున్న తెలుగుదేశం సుదీర్ఘ రాజకీయ ప్రస్తానంలో ఎదురైన ఎన్నో ఒడిదుడుకులను, కష్ట నష్టాలను అధిగమించ గలిగింది. తెలుగు దేశం పార్టీపై, అధినేత చంద్రబాబుపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, అక్రమ కేసులు పెట్టి ప్రజల్ని తప్పుదారి పట్టించాలని చూస్తున్నదగా నాయకుడి చరిత్ర ప్రజలు తెలుసుకోవాలి.తెలుగుదేశం పార్టీ చేసిన కృషిని, చిత్తశుద్ధితో అభివృద్ధికి పాటుపడిన విధానాన్ని ఏ ఒక్కరూ కాదన లేరు.

తెలుగుదేశం ఏర్పాటుతో సమాజంలో మార్పు వచ్చింది. పరిపాలన,అభివృద్ధి కొత్త పుంతలు తొక్కింది. బడుగు,బలహీన వర్గాలను రాజకీయాలోకి వచ్చే అవకాశం కల్పించింది. ఎవరు అవునన్నా, కాదన్నాఎంతో అనుభవం వున్న నాయ కులతో సమర్ధ పాలన అందించి తెలుగు ప్రజల అభి వృద్దికి అకుంఠిత దీక్షతో పాటుపడిన పార్టీ తెలుగు దేశం పార్టీ మాత్రమే. తెలుగుదేశం పార్టీ ఉమ్మడి రాష్ట్ర పాలన, కానీ, విభజిత ఆంధ్రప్రదేశ్ పాలన,కలిపి 22 ఏళ్ల పరిపాలనలో ప్రజలకు మేలుచేసిందే తప్ప స్వార్ధ ప్రయోజనాలకోసం కీడు చెయ్యలేదు. అభివృద్ధిని, సంక్షేమాన్ని, సంస్కరణలను సమపాళ్లలో మేళవించి తెలుగు రాష్ట్రాల జనజీవనాన్నీ మెరుగైన దిశగా నడిపించింది. అభివృద్ధికి ప్రణాళికలు వేసిందే తప్ప స్వార్ధ రాజకీయానికి,అవినీతికి ప్రణాళికలు వెయ్యలేదు. రాష్ట్రాన్ని,లూటి చేసినవారు ఆంధ్రప్రదేశ్ అంటే అంతా మోసం,దగా అన్న భావన ప్రపంచమంతా కల్పించిన వారు నీతులు చెప్పి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని, ప్రజల్ని చరిత్ర ఎరుగని సంక్షోభంలోకి, సమాజం ఎరుగని భాదల్లోకి నెట్టారు నేడు.

విభజన అనంతరం దిక్కూమొక్కూ లేకుండా అచేతనంగా నిలిచిన రాష్ట్రానికి ఐదేళ్లలో రెక్కలు, ముక్కలు చేసుకొని దిశ,దశ కల్పించి రాష్ట్రాభివృద్ధికి బలమైన పునాదులు వేసింది తెలుగుదేశం ప్రభుత్వం. పడగొట్టిన రాష్ట్రాన్ని పడకుండా భుజం కాచిన నాయకుడు చంద్రబాబు. గత అయిదేళ్లు ప్రభుత్వంపై, పార్టీపై జరిగిన ముప్పేట దాడిలో తెలుగుదేశం పార్టీ స్పందించిన తీరు అంతంత మాత్రమే తానూ రాష్ట్రం కోసం, ప్రజల కోసమే పుట్టినట్లు ప్రజలను బురిడీ కొట్టించి అధికారంలోకి వచ్చిన వారు జన జీవితాలను కబళించారు. కోటలు దాటే మాటలు, గడప దాటని చేతలతో ప్రజల్ని మభ్యపెడుతున్నారు.తెలుగు దేశం పార్టీని దెబ్బతీయడానికి చేస్తున్న ప్రయత్నాలపై పార్టీ యావత్ అప్రమత్తంగావుండాలి. జగన్ రెడ్డి కుటిల రాజకీయాలకు సమాధికట్టాలి. అధికారం కోసం కులం, మతం, ప్రాంతం, భాష వంటి అంశాలను రెచ్చగొట్టి ప్రజలను చీల్చి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్న స్వార్ధ రాజకీయాన్ని ప్రజలు తెలుసుకోవాలి. రాష్ట్రాన్ని చరిత్ర ఎరుగని సంక్షోభంలోకి,ప్రజల్ని సమాజం ఎరుగని భాదల్లోకి నెట్టిన విధానాన్ని ప్రజలు అర్ధం చేసుకోవాలి. జగన్ రెడ్డి ప్రభుత్వ అసమర్ధ, అవినీతి, నిరంకుశ పరిపాలన కారణంగా ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అంధకారమైంది. కావునా ఏదో రకంగా చంద్రబాబుపై అవినీతి బురద జల్లాలన్న జగన్ రెడ్డి ఉన్మాద ఆలోచనతో చట్టాలను చట్టబండలు చేసే కుట్రలకు తెరతీశారు. కానీ కుట్రలకు, కుతంత్రాలకు భయపడే పార్టీ కాదు తెలుగుదేశం పార్టీ

## చంద్రబాబు త్వరగా విడుదల కావాలని ప్రత్యేక పూజలు

- నాదెండ్ల నందికుంట విఘ్నేశ్వరస్వామికి 108 కలశాలతో అభిషేకం

- విఘ్నాలు తొలగి తిరిగి చంద్రబాబు సీఎం కావాలని ప్రత్యేక పూజలు



చిలకలూరిపేట (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, ఆయన క్షేమంగా విడుదల కావాలంటూ పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం నాదెండ్లలో టీడీపీ నాయకులు, మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. చంద్రబాబుకు మంచి జరగాలని ఆకాంక్షిస్తూ మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు సూచన మేరకు నాదెండ్ల నందికుంట విఘ్నేశ్వరస్వామి ఆలయంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, మహిళలు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. 108 కలశాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి విఘ్నేశ్వరస్వామికి అభిషేకాలు చేశారు. విఘ్నాలు తొలగి తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, టీడీపీ అధికారంలోకి రావాలని నాయకులు, మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి టెంకాయలు కొట్టారు. చంద్రబాబుకు మద్దతుగా పెద్దసంఖ్యలో మహిళలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ... సైకో పాలనపై ప్రజా తిరుగుబాటు మొదలైందని., తమ నాయకుడు చంద్రబాబును ఆధారాలు లేని కేసులో అక్రమంగా ఇరికించి ఇబ్బందులు పెడుతున్న జగన్‌కు ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారని అన్నారు. వైసీపీ రాక్షస పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని., రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసిన వైసీపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ప్రజలు తరిమికొట్టాలని టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. కష్టమైనా, నష్టమైనా అధినేత చంద్రబాబుతోనే మేము ఉంటామని స్పష్టం చేశారు. వైసీపీ అరాచకాలు, అక్రమాలు, వేధింపులను ప్రజలు అర్ధం చేసుకున్నారని.. వారి స్పందనే టీడీపీ విజయానికి సంకేతమని పేర్కొన్నారు. చంద్రబాబు బయటకు రావడం, జగన్ అండ్ కో జైలుకు వెళ్లటం ఖాయమన్నారు.

## కుప్పంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసన మేముసైతం

- ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవాయిద్యాలతో నిరసన

కుప్పం (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి, కుప్పం శాసనసభ్యుడు నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ సోమవారం కుప్పంలో మేముసైతం కార్యక్రమాన్ని టీడీపీ నిర్వహించింది. కుప్పం నియోజకవర్గ పరిధిలోని కుప్పం, గుడుపల్లి, శాంతిపురం, రామకుప్పం మండలాలకు చెందిన పలువురు నాయీ బ్రాహ్మణ సభ్యులు మంగళవాయిద్యాలతో తమ నిరసనను తెలియజేశారు. చంద్రబాబునాయుడికి తోడుగా, ఒక నియంతపై పోరాటం కోసం, మేముసైతం అంటూ ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్‌తో పాటు నాయీబ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు శాంతారంతో పాటు జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రాజ్ కుమార్, సత్యేంద్రశేఖర్ తదితరులు కుప్పం నడిబొడ్డున వెలసిన శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ర్యాలీగా టీడీపీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పి.ఎస్ మునిరత్నం, ఆర్.చంద్రశేఖర్, గోపీనాథ్, ప్రేమ్ కుమార్, మాధవతో పాటు అధిక సంఖ్యలో నాయీబ్రాహ్మణులు పాల్గొన్నారు.



# బానిస సంకెళ్ల మధ్యలో నలుగుతున్న ప్రజాస్వామ్యం

**- గుంటూరులో తెలుగుయువత ఆధ్వర్యంలో చేతికి సంకెళ్లు, నోటికి నల్లరిబ్బన్ ధరించి వినూత్న రీతిలో నిరసన**




**గుంటూరు (చైతన్యరథం) :** బానిస సంకెళ్ల మధ్యలో పడి ప్రజాస్వామ్యం నలిగిపోతున్న ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటాం... చంద్రబాబు నాయుడుకు జరిగిన అన్యాయాన్ని ప్రతిపౌరుడికి తెలియజేసి వైసీపీ నీచ రాజకీయాన్ని ఎండగడతామని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ వ్యాఖ్యానించారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గుంటూరు లాడ్జి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం సంకెళ్లు వేసుకుని, నోటికి నల్లరిబ్బన్ ధరించి వినూత్న రీతిలో ఆందోళన వ్యక్తం చేశారు. "ప్రజాస్వామ్యమా నువ్వెక్కడ - రాజ్యాంగమా నీ విలువెక్కడ " పేరుతో ప్లకార్డులు ప్రదర్శించారు. రాయపాటి సాయికృష్ణ చేపట్టిన ఈ నిరసనను స్థానిక పోలీసులు అడ్డుకుని అక్కడి నుంచి పంపించేశారు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ... తాను సమూహంగా రాలేదని కేవలం నివాళులర్పించి తన భావప్రకటనా స్వేచ్ఛను మౌనంగా వ్యక్త పరిచేందుకు వచ్చానని అయినా చేయకూడదని హుకుం జారీచేసి తోసివేయటం బాధాకరమని పౌరుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని హరించే హక్కు ఎవరిచ్చారని ఒకసారి పోలీసులు కూడా తాము చేస్తున్నది సబబేనా కాదో మనసాక్షిని అడగాలని ఆవేదన వ్యక్తం చేసారు. జాతిపిత అహింస అనే పరమాయుధం ద్వారా సమకూర్చిన దేశ స్వాతంత్ర్యాన్ని పాలకులు స్వార్ధపూరిత కక్షపూరిత రాజకీయాలతో అపహాస్యం చేస్తుంటే యువత చూస్తా ఊరుకోదని జాతిపిత మహాత్మా గాంధీజీ స్ఫూర్తితో అహింసామార్గంలో పోరాడుతూ పౌరసమాజాన్ని మేలుకొల్పుతామని అన్నారు. సైకోపాలనలో సంకెళ్లు వేసింది ప్రతిపక్ష నేతకు కాదని యావత్ ప్రజాసామ్యని గుంటూరు నగరంలోని ప్రధానకూడళ్లలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ , తెలుగు వాణిజ్యవిభాగం ఉపాధ్యక్షులు వలివేటి కృష్ణ, మహిళా నాయకురాలు లంకా మాధవి పాల్గున్నారు.

## చంద్రబాబు విడుదలయ్యే వరకూ నిరసన కొనసాగిస్తాం



**నూజివీడు (చైతన్యరథం):** చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ నిరసనలు గ్రామ గ్రామానికి పాకుతున్నాయి నూజివీడు మండలం, పాత రావిచెర్లలో గ్రామ టీడీపీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు నిరాహార దీక్షను చేపట్టాయి. ఈ సందర్భంగా నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు దీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విడుదల అయ్యేంత వరకు అంద్రుడు తమ నిరసనను కొనసాగిస్తారు అన్నారు. దేశ విదేశాల్లో సైతం తెలుగు వారు చంద్ర బాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ తమ ఆవేదన తెలుపు తున్నా ఈ దుర్మార్గపు ప్రభుత్వానికి జ్ఞానోదయం కలగడం లేదన్నారు.

ఏది ఏమైనా ఎన్ని కేసులు పెట్టినా చంద్ర బాబు నిరుపరాధిగా బయటకు వస్తారు అన్నారు. గతం లోనూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుపై కేసులు పెట్టారని కానీ ఏ కేసు నిలబడలేదు అన్నారు.ఈ కార్యక్రమంలో నూజివీడు మండల, రావిచెర్ల గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించిన చంద్రబాబుకు సంకెళ్లా

**- దీక్షా శిబిరానికి కటకటాలు ఏర్పాటు చేసి సత్యమేవ జయతే దీక్ష చేపట్టిన వనమాడి**



**కాకినాడ (చైతన్యరథం):** అవినీతి సొమ్ముతో అవినీతి పార్టీతో అడ్డదారుల్లో అందలమెక్కిన జగన్మోహన్ రెడ్డికి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు బుద్ది చెప్పి శాశ్వతంగా కటకటాల్లోకి నెట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని కాకినాడ సిటీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు అరెస్టుకు నిరసనగా గాంధీ జయంతి సందర్భంగా కాకినాడ సిటీ నియోజకవర్గం నందు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో బాలాజీ చెరువు సెంటర్ నందు 19 వారు రోజు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరానికి కటకటాలు ఏర్పాటు చేసి, జైలర్ వేషధారనతో జాతీయ జెండాలు చేత పెట్టి సత్యమేవ జయతే దీక్ష చేపట్టారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి వనమాడి కొండబాబు, చిక్కాల రామచంద్రరావు, నాగిడి నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించి దీక్షను ప్రారంభించారు. మాజీ పార్లమెంట్ సభ్యులు చిట్టూరి రవీంద్రనాథ్ చౌదరి, పిఠాపురం మాజీ శాసనసభ్యులు ఎస్వీఎస్ఎన్ వర్మ దీక్షా శిబిరానికి చేరుకుని నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ.. తండ్రీ అధికారాన్ని అడ్డుపెట్టుకుని సంపాదించిన అవినీతి సొమ్ముతో ఏర్పాటు చేసిన అవినీతి పార్టీతో అడ్డదారుల్లో అందలమెక్కిన జగన్‌కు సరైన రీతిలో బుద్ధిచెప్పి శాశ్వతంగా కటకటాల్లోకి నెట్టే రోజులు అతి దగ్గర్లోనే ఉందని, తను చేసిన తప్పులన్నింటికీ జైల్లో కూర్చొని పశ్చాత్తాపపడడం మినహా సైకో సీ.ఎంకు ఇక చేయగలిగేది కూడా ఏమి ఉండబోదని, చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా నేడు సత్యమేవ జయతే నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందని, 35 కేసులు పెట్టుకుని 10 సంవత్సరాలగా బెయిల్ పై ఉన్న ప్రిజనరీ నేడు అంధ్ర రాష్ట్రంలో రాజ్యమేలుతూ ఉంటే రాష్ట్ర ప్రజల కోసం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన చంద్రబాబు లాంటి విజనరీలు నేడు జైళ్లలో ఉండాల్సి వచ్చిందని, రాష్ట్ర ప్రజలంతా ఈ పరిణామాలను గమనిస్తున్నారని, ఈ దుర్మార్గపు వైసిపి పాలన అంతమయ్యే రోజు త్వరలో వస్తుందని, అధికారం నెత్తికెక్కి ప్రవర్తిస్తున్న వారంతా ఆ రోజు సమాధానం చెప్పక తప్పదన్నారు. చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ.. అనాడు దేశ స్వాతంత్రం మహాత్మా గాంధీ బ్రిటిష్యులపై పోరాటం చేస్తే నేడు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి, యువత భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించిన చంద్రబాబుకు మద్దతుగా ఒక నియంతపై మేము సైతం అంటూ రాష్ట్ర ప్రజలు అవినీతి సీఎం జగన్ రెడ్డిపై పోరాటం చేయడం జరుగుతుందని, నేడు తెలుగు రాష్ట్ర ప్రజలే కాకుండా ప్రపంచంలో స్థిరపడిన ప్రతి తెలుగువాడు చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తున్నారని, లక్షలాది గొంతుకలు ఏకమై బాబుకు మేమున్నామని భరోసా ఇస్తున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిశీలకులు నాగిడి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో గడిచిన నాలుగున్నరేళ్లుగా సలహాదారులను, కన్సల్టెంట్లనీ, ఫీల్డ్ స్టాఫ్ అని వందల కోట్లు దోచిపెట్టిన జగన్, రాష్ట్ర యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించిన చంద్రబాబుని అక్రమ కేసులో ఇరికించి తాడేపల్లి ప్యాలెస్ లో పైశాచిక ఆనందం పొందుతున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గ్రంధి నారాయణరావు, గదుల సాయిబాబా, ఎం.ఏ ఖాన్, వనపర్తి బద్రి, బచ్చు శేఖర్, నల్లూరి శ్రీనివాస్, అంబటి చిన్న, సంఘాని నాగేశ్వరరావు, చింతా పేర్రాజు, తుమ్మల రమేష్, బంగారు సత్యనారాయణ, వడ్డికాసుల దొనాద్రి అబ్రహం, రేకాడి లోవరాజు, ఒమ్మి బాలాజీ, గుత్తుల రమణ, పలివెల రవి, గుజ్జు బాబు, ఎస్కే రహీం, ఎం.డి అన్సర్, రెడ్డనం సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీకి రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు రావు

**- పల్లె రఘునాథ్ రెడ్డి**



**పుట్టపర్తి (చైతన్యరథం):** చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్ట్ చేసి వైసీపీ చారిత్రాత్మక తప్పిదం చేసిందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి వ్యాఖ్యానించారు. చంద్రబాబుకు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని వైసీపీ నాయకులకు ఓటమి భయం పట్టుకుంది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కక్షపూరితంగానే తప్పుడు కేసులు బనాయించి చంద్రబాబును జైలుకు పంపించారు. ఎన్నికలు ఎప్పుడొచ్చిన చంద్రబాబుకు పట్టం కట్టేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు.

# గుండుమల సమక్షంలో టీడీపీలోకి చేరిన కోడిపల్లి హనుమంతరాయప్ప

**- వైసీపీకి కోడిపల్లి హనుమంతరాయప్ప రాజీనామా అనంతరం టీడీపీలోకి చేరిక**



**మడకశిర (చైతన్యరథం):** మడకశిర మండల పరిధిలో హల్లి పంచాయతీ కేంద్రంలో మన అధినేత శ్రీ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ను ఖండిస్తూ రిలే నిరాహారదీక్ష చేసి సంఘీభావం తెలిపారు. అనంతరం వైసీపీ నుండి కోడిపల్లి హనుమంత రాయప్ప ఆయన అనుచరులు 5 కుటుంబాలు మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో టీడీపీలోకి చేరినారు. వాళ్లను గుండుమల తిప్పేస్వామి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మేము సైతం బాబు కోసం అంటూ ఇంటింటికి వెళ్లి బాబుతో నేను అనే కరపత్రాలను మడకశిర నియోజక వర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మన అధినేత చంద్రబాబు బాబు కడిగిన ఆణిముత్యంలా బయటకు వస్తారు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎవరు అధైర్యపడొద్దని తెలిపారు. హల్లి పంచాయతీ కేంద్రంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహారదీక్ష లో పాల్గొన్న మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి మహిళలు. అదేవిధంగా చంద్రబాబు నాయుడుకి మద్దతు తెలుపుతూ 9261292612 నెంబర్‌కి మిస్డ్ కాల్ ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు మనోహర్, రొళ్ళ కన్వీనర్ దాసిరెడ్డి, జిల్లా సెల్ అధ్యక్షుడు మంజునాథ్,ప్రధాన కార్యదర్శి కోట్ల రంగేగౌడ, క్లస్టర్ ఇంచార్జ్ కన్నాహల్లి సర్పంచ్ రామాంజనేయులు,ఉప సర్పంచ్ హర్ష వర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ జైపాల్, సీనియర్ నాయకులు కృష్టప్ప,రంగనాథ్, బద్రి, రామకృష్ణప్ప, అశ్వత్తప్ప,సోమశేఖర్, హల్లి తెదేపా నాయకులు మండల రైతు సంగం అధ్యక్షుడు రవీంద్రా రెడ్డి, వెంకట శివారెడ్డి శ్రీనాథ్ రెడ్డి, శివకుమార్,మాజీ డీలర్ హనుమంత రామప్ప, నరసింహా మూర్తి, మురళి,విజయ్ కుమార్,పంచాయతీ అధ్యక్షుడు రవి శేఖర్ రెడ్డి, ప్రసాద్, శ్రీనివాసులు, ఆనంద్,నరసింహమూర్తి, స్టూడియో రాజు, రాధాకృష్ణ, హనుమంతే, గౌడ్,నియోజకవర్గ అధ్యక్షుడు రంగ, నియోజకవర్గ ట్రైనర్ రామకృష్ణ, నియోజకవర్గ మీడియా కో ఆర్డినేటర్ బి రవికుమార్, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ గుప్తా, కోడి పల్లి తెదేపా నాయకులు యూనిట్ ఇంచార్జ్ నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో హింసాత్మక పరిపాలన సాగుతుంది - మాజీ ఎమ్మెల్యే సౌమ్య

**నందిగామ (చైతన్యరథం) :** రాష్ట్రంలో హింసాత్మక పరిపాలన కొనసాగుతోందని, చంద్రబాబు నాయుడు,లోకేష్‌ను అరెస్ట్ చేస్తే టీడీపీ శ్రేణులు భయభ్రాంతులకు గురవుతారని వైసీపీ వారు కుతంత్రాలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, వెంటనే నారా చంద్రబాబు నాయుడుని విడుదల చేయాలని "బాబు కోసం మేము సైతం" అంటూ మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో కొనసా గుతున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా 21 వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ యువనేతలకు జనసేన నేతలు మరియు స్థానిక తెదేపా నేతలతో కలిసి మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య దండలను వేసి దీక్షను ప్రారంభించి వారి దీక్షకు సంఘీభావం తెలియజేశారు.



# ధర్మవరంలో కదం తొక్కిన ముస్లిం సోదర, సోదరీమణులు

- చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ..పట్టణ వీధుల్లో భారీ ప్రదర్శన
- చంద్రబాబు క్షేమంగా బయటికి రావాలంటూ దువా నిర్వహించిన ముస్లింలు
- ధర్మవరంలో ముస్లింలపై దాడులు జరుగుతున్నాయి :పరిటాల సునీత
- న్యాయం, ధర్మం ఎటువైపు ఉంటే.. ముస్లింలు అటువైపు ఉంటారు : పరిటాల శ్రీరామ్





**ధర్మవరం (చైతన్యరథం) :**టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ ధర్మవరంలో ముస్లిం మైనారిటీలు భారీ ప్రదర్శనతో కదం తొక్కారు. టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో పట్టణ వీధుల్లో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ మంత్రి పరిటాల సునీత, సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు పార్థసారథి, జనసేన నాయకుడు చిలకం మధుసూదన్ రెడ్డితో పాటు ఇతర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వేలాదిగా తరలివచ్చిన ముస్లిం సోదరులు జామియా మజీదు నుంచి తేరుబజారు, అంజుమన్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్, జూనియర్ కళాశాల సర్కిల్ మీదుగా రిలే నిరాహార దీక్షా శిబిరం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దీక్షా శిబిరంవద్ద ముస్లింలు టీడీపీ నాయకులు రోడ్డుపైకి వచ్చి చంద్రబాబు క్షేమంగా బయటికి రావాలంటూ దువా నిర్వహించారు.

**న్యాయం, ధర్మం ఎటువైపు ఉంటే.. ముస్లింలు అటువైపు ఉంటారు : పరిటాల శ్రీరామ్**

ముస్లింలు సహజంగా ఏ పార్టీలో ఉన్నా ఎక్కడ ఉన్నా న్యాయం ధర్మం వైపు నిలుస్తారని అందుకే ధర్మవరం పట్టణంలో ఇంత మంది ముస్లింలు ఈ ర్యాలీలో పాల్గొన్నారని పరిటాల శ్రీరామ్ అన్నారు. చంద్రబాబు ఏ తప్పు చేయలేదని ముస్లిం సోదరులంతా నమ్ముతున్నారు కాబట్టే ఇంత మంది వచ్చారన్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ పార్టీలకతీతంగా తరలి రావడం అందునా మహిళలు ఈ స్థాయిలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.

పరిటాల కుటుంబానికి ముస్లిం సోదరులకు రక్త సంబంధం కన్నా ఎక్కువ బాంధవ్యముందని శ్రీరామ్ గుర్తు చేసుకున్నారు. మా బాధల్లోనూ సంతోషాల్లోనూ ముస్లింలు ఎప్పుడు వెన్నంటే నిలిచారని వారి రుణం జన్మజన్మలకి తీర్చుకోలేనిది అన్నారు. నేను ఎప్పటికీ ముస్లింల పక్షాన నిలబడతానని శ్రీరామ్ అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఏకంగా 8 పథకాలను ఎత్తివేసారని శ్రీరామ్ ఆరోపించారు. మళ్లీ చంద్రబాబు వస్తేనే వారికి న్యాయం జరుగుతుందని.. వారి జీవితాలను మార్చే విధంగా పథకాలను తీసుకొస్తున్నారని అన్నారు. చంద్రబాబు ఏ తప్పు చేయకపోయినా అరెస్టు చేశారని ఆయన త్వరలోనే నిజాయితీ నిరూపించుకుని బయటికి వస్తారన్నారు. ఆయనను మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీరామ్ అభిప్రాయపడ్డారు.

**ధర్మవరంలో ముస్లింలపై ఎందుకు దాడులు జరుగుతున్నాయి : పరిటాల సునీత**

వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లిం మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి పరిటాల సునీత ఆరోపించారు. ధర్మవరంలో నమాజ్ కు వెళ్తున్న యువకులను పోలీసులు అకారణంగా కొట్టారని ఆమె అన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే కేతిరెడ్డి హయాంలో ముస్లింలకు రక్షణ లేదన్నారు. మరోవైపు చంద్రబాబు అరెస్టును యావత్ ముస్లిం లోకమంతా ఖండిస్తోందన్నారు అందుకే ఇలా వేల సంఖ్యలో ముస్లింలు రోడ్డుపైకి తరలివచ్చారన్నారు. ఎప్పుడూ బయటికి రాని మహిళలు కూడా ఇలా చంద్రబాబు కోసం రోడ్డు మీదకి రావడం చూస్తే ఆయన ముస్లింలకు ఎంత మంచి చేశారో అర్థం అవుతోందన్నారు. గతంలో మైనార్టీల ఓట్లతోనే సీఎం జగన్ గద్దెనెక్కారని... ఇప్పుడు అదే మైనార్టీలు ఆయనకి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు రానున్న ఎన్నికల్లో కచ్చితంగా చంద్రబాబు పక్షాన నిలబడతారన్నారు. చంద్రబాబుపై కక్ష కట్టి ఇలా అక్రమంగా కేసుల్లో ఇరికించారని.. అయినప్పటికీ ఆయన ధైర్యంగా పోరాడుతున్నారని సునీత అన్నారు. త్వరలోనే నిజాయితీ నిరూపించుకొని కడిగిన ముత్యంలా బయటికి వస్తారన్నారు.

**చంద్రబాబు అరెస్టుపై అన్ని వర్గాలు రోడ్డెక్కుతున్నాయి.. పార్థసారథి, జనసేన నాయకుడు మధుసూదన్ రెడ్డి**

టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టు తర్వాత రాష్ట్రంలో అన్ని వర్గాలు రోడ్డెక్కుతున్నాయని.. శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు పార్థసారథి అన్నారు. ఈ సైకో జగన్ చేష్టల వలన తాత్కాలికంగా ఆనందం పొందవచ్చుని కానీ రేపు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. 45 ఏళ్ల పాటు రాజకీయాల్లో మచ్చలేని నాయకుడిగా చంద్రబాబు ఉన్నారని.. ఇప్పుడు ఆయనకు అవినీతి మరకలు అంటించాలని చూస్తున్నారని దీనికి కచ్చితంగా మూల్యం చెల్లించుకుంటారన్నారు. మైనార్టీ నేతలు ఈ స్థాయిలో తరలి రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టును జనసేన పూర్తిగా ఖండిస్తోందని అందుకే తెలుగుదేశం పార్టీతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో వైసీపీని ఇంటికి పంపే వరకు జనసేన, టీడీపీలో కలసి పనిచేస్తాయని స్పష్టం చేశారు. ఈ పోరాటంలో ఎప్పటికీ తనవంతు పాత్ర పోషిస్తానని మధుసూదన్ రెడ్డి అన్నారు.

## జగన్ రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయి జ్యోతుల నెహ్రూ, నవీన్

- చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా 19వ రోజు రిలే నిరాహార దీక్షలు



**జగ్గంపేట (చైతన్యరథం) :** జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ "బాబుతో నేను" ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహారదీక్షలో భాగంగా జగ్గంపేట మండలం ఇర్రిపాక క్లస్టర్ ఇన్చార్జి బస్వా సూర్య ప్రకాశరావు అధ్వర్యంలో ఇర్రిపాక, మామిడాడ, మర్రిపాక, నరేంద్ర పట్నం, భావారం, కాండ్రేగుల, గొల్లలగుంట, గుర్రంపాలెం, రామవరం గ్రామాల నుంచి విచ్చేసిన టీడీపీ నాయకులు జగ్గంపేట మెయిన్ రోడ్డు లోని ఎన్టీఆర్ కాంస్య విగ్రహం పక్కన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అధ్వర్యంలో రిలే నిరాహార నిరసన దీక్ష 19వ రోజు కొనసాగాయి. ముందుగా నల్ల కండు వాలు వేసి రిలే నిరాహార దీక్షలో కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఈ సైకో జగన్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అందుకే ప్రతిపక్షాలను టార్గెట్ చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని చంద్రబాబు అక్రమ అరెస్టు చేసి 25 రోజులు పూర్తి కావస్తున్న బెయిల్ రాకుండా ఈ ప్రభుత్వం అడ్డుకుంటుందని ఈ ప్రభుత్వానికి ప్రజలు తొందర్లోనే విముక్తి ప్రసాదిస్తారని రాబోయే సుస్థిరపాలనకు తెలుగుదేశం, జనసేన పార్టీలను ఆదరించడానికి రాష్ట్ర ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, అడబాల వెంకటేశ్వరరావు, జీను మణిబాబు, బుర్రి సత్యనారాయణ, కొత్త కొండ బాబు, రామిశెట్టి చంద్ర రావు, డి. మురళి రాజు, గద్దె మారుతి, బొడ్డేటి సుమన్, పదాల రాంబాబు, పోలం సత్య నారా యణ, మండపాక పెద్దకాపు, కాపవరపు వెంకటరమణ, మండ పాక పాపారావు, మండపాక వెంకటేశ్వరరావు, కలి కట్ల గంగా ధర్, దాట్ల రాంబాబు రాజు, సత్యనారాయణ, పూసల వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నాయకుడు నాగార్జున గౌడ్ గుండె పోటుతో మృతి



**కొడుమూరు (చైతన్యరథం):** సుప్రీంకోర్టులో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడి స్కిల్ డెవలప్మెంట్ కేసు వాయిదా పడటంతో తీవ్ర మనో వేదనకు గురి అయ్యి గుండె పోటుతో టీడీపీ సీనియర్ కార్యకర్త నాగార్జున గౌడ్ మృతి చెందటం జరిగింది. ఈ వార్త తెలుసుకున్న కొడు మూరు టీడీపీ ఇంఛా ర్జి అకేపోగు ప్రభాకర్ టీడీపీ బృందంతో వారి స్వగ్రామం ప్యాలకుర్తికి వెళ్లి అయన భౌతిక కాయానికి టీడీపీ జెండా కప్పి నివాళులు అర్పించారు ఇంఛార్జి మాట్లాడుతూ.. బాబు అరెస్ట్ అయినప్పటి నుంచి రిలే దీక్షలు పిలుపునిచ్చి నప్పటి నుంచి నేటికీ 21 రోజులు ప్రతి రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు దీక్షలో పాల్గొన్నారు అని ఉదయం కూడా దీక్ష శిబిరానికి వచ్చి వెళ్లి ఇంటికి వెళ్ళి న్యూస్ చూడటం జరిగింది. చంద్ర బాబునాయుడు కేసు తీర్పు సుప్రీంకోర్టులో వారం పాటు వాయిదా పడటంతో తీవ్ర మనోవేదనకు గురి అయ్యి అకస్మాత్ గా గుండె పోటుకు గురి అయ్యి చనిపోయారు అని ఇలాంటి సిన్సియర్ కార్యకర్త నీ కోల్పోవడం చాలా బాధకరం ఈ రోజు మధ్యాహ్నం వరకు మాతో నే ఉన్న వ్యక్తి లేరు అంటే మనసు కలిసి వేస్తుంది అని ఇది మా పార్టీ దృష్టికి తీసుకెళ్ళి తగిన సహాయం చేస్తాం అని వారి కుటుంబ సభ్యులకు పార్టీ నేను అండగా ఉంటాం అని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను అని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నా అయన వెంట టీడీపీ నాయకులు కార్యకర్తలు వెళ్లి నివాళులు అర్పించారు.

## ఆనాడు రాక్షసపాలనను అంతమొందించింది అమ్మవారైతే..
## ఈనాడు జగన్‌పాలనను అంతమొందించేది టీడీపీనే.. : బండారు



**కొత్తపేట (చైతన్యరథం):** రాక్షస పాలనను అంతమొందించింది మహిసాసురవర్ధిని రూపంలో అమ్మవారు అని రాష్ట్రంలో జగన్ పాలనను అంతమొందించేది తెలుగుదేశంపార్టీనేనని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ రావులపాలెం నందు 21వ రోజు క్లస్టర్-9 (మడికి, చెముడులంక, బడుగువానిలంక, చొప్పెల్ల, మూలస్థానం,నర్సిపూడి, మోదుకూరు,నవాబుపేట గుమ్మిలేరు) గ్రామాల వారు మరియు సాంస్కృతిక విభాగం వారు రిలే నిరాహారదీక్ష చేపట్టారు.ఆనాడు దేవతలు చేసిన చిన్న చిన్న తప్పిదాల వల్ల రాక్షసుల పాలనలో దేవతలే అనేక ఇబ్బందులు పడ్డారని, ఒక్క ఛాన్స్ అని గద్దెనెక్కిన జగన్మోహనరెడ్డి పాలన రాక్షస పాలనను మించిపోయిందని, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ దుర్భరమైన, ఘోరమైన రాక్షస పాలన అంతమొందాలంటే తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావలసిన అవసరం కచ్చితంగా వుందని సత్యానందరావు అన్నారు.

# చంద్రబాబు ఉదయించే సూర్యుడిలా తిరిగి వస్తారు

- మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

**విశాఖ ఉత్తర (చైతన్యరథం):** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసనగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు విశాఖ ఉత్తర నియోజకవర్గం 42వ వార్డులో రైల్వే న్యూ కాలనీ వినాయకుని గుడి వద్ద ఆ వార్డు సీనియర్ నాయకులు, కార్పొరేటర్ అభ్యర్థి, జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్కిరెడ్డి జగదీష్, వార్డు ప్రెసిడెంట్ కన్నం వెంకటరమణరావు, సెక్రెటరీ ముక్కి రామకృష్ణల అధ్యక్షతన రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గత కొద్దిరోజులుగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. నిరసన కార్యక్రమాల్లో భాగంగా 42వ వార్డులో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అక్రమంగా పెట్టిన కేసులు చేస్తున్న అరెస్టులు పెడుతున్న ఇబ్బందులు ప్రజలందరికీ తెలిసినవేనని ఎక్కడా అవినీతి అక్రమాలు చేయని చంద్రబాబు నాయుడుపై, జగన్ తాను అవినీతికి పాల్పడి 16 నెలలు జైలు శిక్ష అనుభవించి బయటికి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి అయ్యి కేవలం రాజకీయ కక్షతో దురుద్దేశంతో చంద్రబాబు నాయుడుతో అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా జైలు పాలు చేశారని తప్ప ఇందులో ఎటువంటి ఈ కేసులో స్కిల్ డెవలప్మెంట్ కేసులు ఎటువంటి విషయం లేదు అన్నారు.



సూర్యుడికి అప్పుడప్పుడు మేఘాలు కప్పి కనుమరుగైనట్లు చంద్రబాబు నాయుడుకి కూడా ఈ అక్రమ కేసులు వలన ఇప్పుడు తాత్కాలికంగా ఇబ్బంది పడొచ్చు గానీ మళ్లీ ఉదయించే సూర్యుడిలా చంద్రబాబునాయుడు తిరిగి వస్తారని మళ్లీ ముఖ్యమంత్రి అయి తీరుతారని అన్నారు.

కేవలం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బెంగళూరు, ఢిల్లీలోనే కాక దేశ విదేశాల్లో లండన్, అమెరికా లాంటి సుమారు 70 దేశాల్లో మేము సైతం అంటూ మద్దతు తెలుపుతూ రాజకీయాలకు అతీతంగా అక్రమ అరెస్టులను నిరసిస్తూ అక్రమ అరెస్టును ఖండిస్తూ మద్దతు తెలిపి సంఘీభావం తెలుపుతున్నారు.

## జగన్... ఒక చేతకాని దద్దమ్మ

# అప్పులు తెచ్చి పంచడం కూడా గొప్పేనా ?



- 21వ రోజు రిలే దీక్షల్లో ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు (చైతన్యరథం):** చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 21వ రోజుకు చేరాయి. నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన దీక్షల్లో మాదిగ సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దీక్ష ముగింపు సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ... తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి, సంక్షేమాల పాలనకు స్వర్గీయ నందమూరి తారకరామారావు బీజం వేశారని, తర్వాత చంద్రబాబు నాయుడు ఆ వారసత్వాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. మాదిగల కోసం ప్రత్యేకంగా కాలనీల నిర్మాణం, బలహీన వర్గాల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం, భూముల పంపిణీ, మహిళలకు సమాన హక్కులు లాంటి అనేక పథకాలను ఎన్టీఆర్ అమలు చేశారని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు, ప్రతి కాలనీలో సిమెంటు రోడ్ల నిర్మాణం, భారీగా పక్కా ఇళ్ల నిర్మాణం, దళితులకు విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఏర్పాటు లాంటి పథకాలతో చంద్రబాబు ప్రజాభిమానం పొందారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఊరికి రెండు మూడు కిలోమీటర్ల దూరంలో, వాగులు వంకల్లో ఏర్పాటు చేస్తున్న జగనన్న కాలనీల వల్ల ఎవరికీ ఉపయోగం లేదన్నారు. అక్కడ మట్టితోలి చదును చేయడం, నాసిరకం నిర్మాణాలతో వైసీపీ నేతలు జేబులు నిండిపోయాయని నాగేశ్వరరావు ఆరోపించారు. కరోనా సమయంలో మాస్కులు అడిగిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్ ను పొట్టన పెట్టుకున్నారని, ఈ నాలుగేళ్లలో ఎంతోమంది దళితులు హత్యకు గురయ్యారని నాగేశ్వరరావు తెలిపారు. ఎన్నికలకు ముందు సంపూర్ణ మద్యపాన నిషేధం అని ఊదరగొట్టిన జగన్, ఇప్పుడు పల్లెల్లో జోరుగా బెల్ట్ షాపులు, కల్తీ మద్యం విక్రయాలతో తాళిబొట్లు తెంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కందుకూరు నియోజకవర్గంలో దళితులను ఓటు బ్యాంకుగా చూడటం తప్ప, వారికి రాజకీయ అవకాశాలు కల్పించడం స్థానిక ఎమ్మెల్యే కు ఎంత మాత్రం ఇష్టం లేదని, ఈ విషయాన్ని నియోజకవర్గంలో దళిత సోదరులు గమనించాలని కోరారు. ప్రజలకు ఎంతో మేలు చేసిన చంద్రబాబునాయుడుకు ఇలాంటి సమయంలో ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని నాగేశ్వరరావు కోరారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో, ప్రభుత్వ పథకాల అమలులో దళితులకు అత్యధిక ప్రాధాన్యత ఉండేలా తాను బాధ్యత తీసుకుంటానని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. జగన్ రౌడీ రాజ్యం నశించి, మళ్లీ రామరాజ్యం రావాలంటే తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని ఆయన కోరారు.

# ప్రజాస్వామ్యానికి సంకెళ్లు

## - మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి



పెదకూరపాడు (చైతన్యరథం): రాష్ట్రంలో నానాటికి నిర్బంధ పాలన కొనసాగుతుందని ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేస్తుందని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ధ్వజమెత్తారు. అమరావతిలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన నిరసన దీక్ష మంగళవారం 9వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కొమ్మాలపాటి మాట్లాడుతూ వైకాపా మంత్రులు ప్రతిపక్ష నేతను అసభ్య పదజాలంతో బూతులు తిడుతుంటే వారిపై ఎటువంటి కేసులో ఉండవు కానీ తెదేపా నాయకులు మంత్రులను విమర్శిస్తే పోలీసులు అడ్డుపెట్టుకొని వారిపై కేసులు పెడుతూ వేధిస్తున్నారు. ఒక బెయిల్ బుల్ కేసు పై పోలీసులు తెదేపా నాయకుడు బండారు సత్యనారాయణమూర్తిని ఒక తీవ్రవాది లా అదుపులోకి తీసుకొని స్టేషనుకు తరలించారని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తెదేపా నాయకులు ఏదో రోడ్డు పక్కన కూర్చొని సామరస్యంగా దీక్షలు చేస్తున్నామని భావించొద్దని మా సహనం నశిస్తే మా కార్యకర్తలు ఆపడం ఎవరి తరం కాదని హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకే సహనంగా ఉన్నామని జగన్మోహన్ రెడ్డి గుర్తించాలన్నారు.

## గాంధీ జయంతిన తిరుపతిలో వెల్లువెత్తిన నిరసనలు



- ఆమరణ నిరాహారదీక్ష దిగిన నరసింహ యాదవ్
- అర్ధరాత్రిలో టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడి దీక్షను భగ్నం చేసిన పోలీసులు
- వైసీపీ ప్రభుత్వ తీరును ఖండించిన టీడీపీ శ్రేణులు

తిరుపతి (చైతన్యరథం) : గాంధీ మహాత్ముని జయంతి రోజునే..తిరుపతిలో నిరసనలు మిన్నంటాయి. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా రాష్ట్ర కమిటీ సత్యాగ్రహ దీక్షకు పిలుపు నిచ్చింది. ఈ పిలుపుని అందుకున్న తెలుగు తమ్ముళ్లు జగన్ సర్కారు తీరును నిరసిస్తూ సత్యాగ్రహ దీక్షను చేపట్టారు. ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహా యాదవ్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. దీంతో ఆయనకు టిడిపి, జనసేన, సిపిఐ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. నరసింహా యాదవ్ చేపట్టిన దీక్షకు భారీగా మద్దతు పెరుగుతుండడంతో ఓర్వలేని వైసిపి ప్రభుత్వ పెద్దలు పోలీసులతో నరసింహా యాదవ్ ఆమరణ నిరాహార దీక్షను అర్ధరాత్రిలో భగ్నం చేయించారు. తాము గాంధేయ మార్గంలో దీక్షను చేపడుతున్నా ఓర్వలేని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు పోలీసుల సహకారంతో దీక్షలను భగ్నం చేయించడం విడ్డూరంగా ఉందని టీడీపీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రతిపక్ష నేతలపై వేధింపులు, కక్ష సాధింపులే అజెండాగా జగన్ పాలన



- బండారు సత్యనారాయణమూర్తికి మద్దతుగా నిలిచిన గుంటూరు తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ

గుంటూరు (చైతన్యరథం): టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తిని పోలీసులు అరెస్ట్ చేయడం దుర్మార్గమని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ అన్నారు. అనకాపల్లి జిల్లా వెన్నెలపాలెంలోని ఆయన నివాసానికి వెళ్లి 41ఏ, 41బీ నోటీసులు ఇచ్చిన అనంతరం గుంటూరు సీఐడీ కార్యాలయానికి తరలించిన అనంతరం బండారు సత్యనారాయణమూర్తికి మద్దతుగా నిలిచారు. హద్దులు మీరి వ్యవహరిస్తున్న వైసీపీ నేతలను కట్టడి చేయకుండా.. ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెట్టడం బాధాకరమన్నారు. తలుపులు బద్దలు కొట్టి అరెస్ట్ చేసే అంత నేరం ఆయన ఏం చేశారు? అని ప్రశ్నించారు. ప్రతిపక్ష టీడీపీ నేతలపై వేధింపులు, కక్ష సాధింపులే అజెండాగా జగన్ పాలన సాగిస్తున్నారని, త్వరలోనే ఏపీ సీఎంకు ప్రజలే బుద్ధి చెప్పేరోజులు వస్తాయన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం గాలికి వదిలేసి ప్రతీకార రాజకీయాల్లో సీఎం జగన్ మునిగితేలుతున్నారని అన్నారు. వైసీపీ నేతలు ఫిర్యాదు ఇచ్చినా గంటల వ్యవధిలోనే 4 జిల్లాలు దాటి బండారు సత్యనారాయణ ఇంటిపై దాడి చేసిన పోలీసులు.. టీడీపీ నేతలు ఇచ్చిన ఫిర్యాదులపై ఎందుకు స్పందించరు? అని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. తాడేపల్లి డైరెక్షన్ లో అక్రమ కేసులు పెడుతున్న డీజీపీ భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.

## సత్యమే గెలుస్తుంది... సైకోపాలన ముగుస్తుంది



- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మీ

కాకినాడ (చైతన్యరథం) : రాష్ట్రంలో సైకో పాలనకు రోజులు ముగిశాయని చంద్రబాబు పక్షాన సత్యమే గెలుస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి పేర్కొన్నారు. కాకినాడ రూరల్ మండలంలోని వలసపాకల సెంటర్లో పార్టీ శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చేసిన తప్పునకు 16 నెలలు జైల్లో ఉండి బెయిల్ పై వచ్చిన జగన్ దర్జాగా ముఖ్యమంత్రి పదవిలో ఉంటే ఏ తప్పు చేయని చంద్రబాబు జైలులో ఉండాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబును బయటకు రాకుండా చేసేందుకు జగన్ కట్టుకథలను అల్లి కేసులుగా పెడుతున్నాడని విమర్శించారు. పోలీసులను అడ్డుపెట్టుకొని పాలన సాగించిన ఏ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన దాఖలాలు లేవన్నారు. చంద్రబాబును కక్షతో కేసులో ఇరికించి జైలుకు పంపడాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. చంద్రబాబు నిర్దోషిగా కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. వ్యవస్థలను తారుమారు చేసే సంస్కృతి ఆంధ్ర రాష్ట్రం లోనే ఉందని వైఎస్ జగన్ నియంతల వ్యవహరిస్తూ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని అరికట్టాలన్నారు.

ప్రజాస్వామ్యం అంటే వైసీపీకి గౌరవం లేదా..?అని ప్రశ్నించారు. ఇప్పటికే రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి అడ్డ మార్గంలో తమ అధినేత చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయించిన ఏపీ సీఎం జగన్కు..,ప్రజాస్వామ్య విలువలంటే లెక్కలేదనే విషయం తేలిపోయిందన్నారు. కుట్ర రాజకీయాలే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని విమర్శించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలే కాకుండా.., దేశమంతా కోడై కూస్తున్నా..జగన్ రెడ్డికి జ్ఞానోదయం కలగక పోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలో ప్రాథమిక హక్కులను హరించిన ఏకైక వ్యక్తి జగన్ అని ఆరోపించారు. భారత రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యాన్ని, స్వేచ్ఛ స్వాతంత్రాన్ని కాలరాస్తున్న సీఎం జగన్కు భవిష్యత్తులో గుణపాఠం తప్పదని టిడిపి శ్రేణులు హెచ్చరించారు.

# ఓటమి భయంతోనే అక్రమ అరెస్టులు

- వైసీపీ నాయకుల మెప్పు కోసం అధికారులు ఆరాట పడుతున్నారు
- పొన్నూరులో నిర్వహించిన సామూహిక నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన బీద రవిచంద్రయాదవ్



పొన్నూరు (చైతన్యరథం): చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసి జగన్ పెద్ద తప్పటడుగు వేశారని, చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై ప్రజలనుంచి వస్తున్న స్పందన చూసి వైసీపీ నేతలే హడలిపోతున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రయాదవ్ వ్యాఖ్యానించారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ పొన్నూరులో మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో యాదవ సామాజిక వర్గం చేపట్టిన సామూహిక నిరాహార దీక్షకు బీద రవిచంద్ర యాదవ్ హాజరై సంఘీభావం తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన "బాబు కోసం" సంతకాల సేకరణ, పోస్ట్ కార్డ్ ల ఉద్యమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ....... వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజులు దగ్గర పడ్డాయని, ఓడిపోతున్నామని భయపడి అక్రమ అరెస్ట్ లు, అరాచకాలు, అణచివేతకు వైసీపీ తెగబడుతోంద న్నారు. వైనాట్ 175... ఏపీ నీడ్స్ జగన్ అంటూ ఓ వైపు బీరాలు పలుకుతూ మరో వైపు ప్రతిపక్ష నేతలను అక్రమ అరెస్టలతో అణచివేసేందుకు వైసీపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ప్రతిపక్ష నేతలను అరెస్ట్ చేసేందుకు పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తు న్నారని, వైసీపీ మెప్పు కోసం ఆరాట పడుతు న్నారని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారు. జగన్ ను ఎందుకు ఓడించాలి? చంద్రబాబు ను ఎందుకు గెలిపించాలో ప్రజలకు పూర్తి అవగాహనకు వచ్చారని అన్నారు. వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఆపలేరు. టీడీపీ, జనసేన పార్టీల అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమన్నారు. వైసీపీ నేతలకు ఓటమి భయం వెంటాడుతోంది.

టీడీపీని గందరగోళంకు గురి చేసి లబ్ది పొందాలని వైసీపీ పన్నుతున్న ఉచ్చు వైసీపీ మెడ కే చుట్టుకుటుందన్నారు. ఏపీని రక్షించుకోవాలని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అత్యంత సన్నిహితులు, మేధావులు, సీనియర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు విజయవాడలో గళం విప్పడం చూశాం. వైసీపీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు ముగింపు పలకాలని పిలుపు ఇచ్చిన కమ్యూనిస్ట్ లను సైతం అమ్ముడుపోయారని బురద చల్లడం వైసీపీ నేతలకే చెల్లిందన్నారు. సిపిఎం రాఘవులు, పుణ్యవతి సిపిఐ నారాయణ సహకారం లేకుండా 2004 ఎన్నికలలో వైయస్ రాజశేఖర్ రెడ్డి సీఎం అయ్యేవారా? 2019 లో జగన్ రెడ్డి సీఎం కావడానికి కమ్యూనిస్టుల సహకారం తీసుకోలేదా? వారి నుంచి నైతిక మద్దతు పొందలేదా? జగన్ రెడ్డి నిరంకుశ పాలన తో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారు. "ఒక్క అవకాశం" ఎంత తప్పిదం అయిందో తెలుసుకున్నారు. వదిలించుకునే తరుణం కోసం వేచి చూస్తున్నారని రవిచంద్రయాదవ్ పేర్కొన్నారు.

# మిన్నంటిన నిరసనలు

- నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగుతున్న నిరసనలు
- మైలవరంలో కొవ్వొత్తులతో చంద్రబాబుకు మద్దతు
- అక్రమ అరెస్టులకు తగిన మూల్యం తప్పదు
- దేవినేని ఉమామహేశ్వరరావు



మైలవరం (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన దీక్షలు చేపట్టారు. టీడీపీ అధిష్టానం పిలుపులో భాగంగా సత్యమేవ జయతే దీక్షలు మండల కేంద్రాల్లో విజయవంతం గా సాగాయి. కాగా, మంగళవారం సాయంత్రం నియోజకవర్గ కేంద్రం మైలవరంలో 21వ రిలే నిరాహార దీక్ష లో కూర్చున్న వారికి సంఘీభావం తెలియజేసిన అనంతరం వడ్డెర సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సుప్రీంకోర్టులో కేసు విచారణ జరిగింది, బాబు బెయిల్ అనడం లేదు, న్యాయం అడుగుతున్నా రని లాయర్ కోర్టుకు చెప్పారు. ఏ తప్పు చేయకుండా నన్ను ఎందుకు జైలులో పెట్టారో చెప్పమని, ఆధారాలు చూపించమని అడుగుతున్నారు. నేను పోరాటం చేస్తా మీరు చేయండి, భయపడేది లేదు, తగ్గేది లేదు, మీరు ధైర్యంగా ఉండండి అని బాబు చినరాజప్పకి చెప్పారు. నేను పోలీసులను కొట్టాను అని చెప్పి నా బెయిల్ క్యాన్సిల్ చేయమని సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి 4 వ తేదిన సంఘటన జరిగితే 8వ తేదిన కేసు పెట్టారు అని చెప్పి తూచ్ పొండి అని కోర్టు చెప్పింది. చంద్రబాబు నాయుడుని ఏ1 గా, దేవినేని ఉమా నీ ఏ2 గా పెట్టడానికి నాలుగు రోజులు పట్టింది జగన్ రెడ్డికి, 400 మంది మీద కేసు పెట్టారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ రిలే నిరాహారదీక్షలు, కొవ్వొత్తులతో ర్యాలీ అన్ని ప్రాంతాల్లో చేస్తున్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసగా భారీ ర్యాలీ



సంతమాగులూరు (చైతన్యరథం): చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సంతమాగులూరు మండల తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు భారీ ర్యాలీ, పుట్టావారిపాలెం అడ్డరోడ్డు జంక్షన్ నుండి కామేపల్లి గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ, ర్యాలీలో పాల్గొన్న అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, పుట్టావారిపాలెం జంక్షన్ నుండి కామేపల్లి గ్రామం 3కిలోమీటర్లు సైకిల్ తొక్కిన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్-భారీగా పాల్గొన్న తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభా గాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఏడ్పించే వారు ఏడ్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయి - ఎమ్మెల్యే అనగాని



రెపల్లే (చైతన్యరథం) : ఏడ్పించే వారు ఏడ్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయి, తెలుగు రాష్ట్రాలలో క్విడ్ ప్రోకో సెల్ కంపెనీలు అనే పదాలను పరిచయం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అని రేపల్లే ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు వైసిపి నిరంకుశ పాలనపట్ల అసహనంతో ఉన్నారని చెప్పారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు అక్రమ కేసులతో ప్రతిపక్షాలను ప్రజలను భయభ్రాంతులకు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జైలుకు వెళ్లడానికి టిడిపి కారణమని మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. 2004 లో తండ్రి పాలన అడ్డం పెట్టుకొని అక్రమార్జనకు పాల్పడిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. రూ.45 వేల కోట్ల రూపాయల స్కాం చేసి 38 కేసుల్లో ముద్దాయి, 11 సిబిఐ, 7 ఈడీ కేసుల్లో ఇరుక్కుని 16 నెలలు జైలు జీవితం గడిపిన ఆర్థిక నేరస్తుడని అన్నారు. టీడీపీ కిప్రజల్లో వస్తున్న ఆదరణను తట్టుకోలేక ఓటమి భయంతో ప్రతిపక్ష పార్టీల నాయకులపై అక్రమ కేసులు పెట్టిస్తూ పైచాచిక ఆనందం పొందుతున్న సైకో అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబును తప్పుడు కేసులో అరెస్టు చేశారని సామాన్య ప్రజలకు సైతం అర్థం అయిందని చెప్పారు.

# చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా భూమా ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

- 21వ రోజు దీక్షల్లో పాల్గొన్న నాయీ బ్రహ్మణుల సంఘం నాయకులు



నంద్యాల (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 21వ రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా సాగుతున్న దీక్షల్లో 21వ రోజు మంగళ వారం నియోజక వర్గ నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీక్షలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి, మాట్లాడుతూ.. 21వ రోజు దీక్షలో పాల్గొన్న నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులకి, మహిళలకు కృతజ్ఞత తెలియజేసారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అన్నిమతాలు, కులాలను వేరు చేసే కుట్రతో పాటు అన్ని వర్గాల ప్రజలను వేధించింది అన్నారు..జగన్ వేదింపులు పాలన చూశాక చంద్రబాబు వెంట తామున్నామంటూ ప్రజలు సభలకు పోటెత్తడంతో చంద్రబాబుని నిర్బంధించి రాబోయే ఎన్నికలలో విజయం సాధించాలని తప్పుడు కేసుల్లో చంద్రబాబు ని ఇరికించారని అయితే జగన్ నిజస్వరూపం తెలుసుకున్న ప్రజలు ప్రపంచ వ్యాప్తంగా తిరుగుబాటు బావుటా ఎగురవేశారు అన్నారు. రిలే నిరాహారదీక్షల ద్వారా మద్దతు పలికి బాబుకు మద్దతు పలకడం గొప్ప విషయమన్నారు. రాబోయే ఎన్నికల్లో యువత, మహిళలు పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొని జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. దీక్షలో నాయీ బ్రాహ్మణులు వాయిద్యాల మోగించి నిరసన చేయడం కొసమెరుపు..సాయంత్రం దాకా కొనసాగిన దీక్షలో పాల్గొన్నవారికి నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. కార్య క్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు నంద్యాల పట్టణ కార్యదర్శి రామ మద్దయ్య, వెంకటరమణ, తిరుపతయ్య, నాగయ్య, రామాపుల్లయ్య, పెద్ద రామాపుల్లయ్య, టి. సుబ్బారాయుడు, చిందుకూరు శ్రీను, వెంకటేశ్వర్లు, విశ్వనాథం సుమంత్, హరి, శ్రీనివాసులు, శివ, రాఘవేంద్ర, బాబు, రామారావు, సుబ్బు, మధు, శివశేఖర్, గుంతనాల నాగేశ్వరరావు, భారీఎత్తున పాల్గొన్నారు.

# అధినేతకు అండగా కదిలిన పసుపుదండు





శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరులో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న బుడ్డా రాజశేఖర్‌రెడ్డి



నిడదవోలులో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్షలో కూర్చున్న బూరుగుపల్లి శేషారావు



ఆళ్లగడ్డలో చంద్రబాబుకు మద్దతుగా నిరసన తెలుపుతున్న కార్యకర్తలు



డోన్‌లో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న వారికి కండువాలు వేస్తున్న మన్నే సుబ్బారెడ్డి



గుంతకల్లులో కార్యకర్తలతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న జితేంద్రగౌడ్



కోడుమూరులో ఆకేపోగు ప్రభాకర్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



బాబుకు మద్దతుగా పెడనలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్



మదనపల్లెలో దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న కార్యకర్తలు



కోడూరులో చంద్రబాబుకు మద్దతుగా ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



పత్తికొండలో నియోజకవర్గంలో శ్రేణులతో కలిసి ఆందోళన వ్యక్తం చేస్తున్న కే.ఈ శ్యామ్ బాబు



విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్.ఎస్ బేగ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



చంద్రబాబుకు అక్రమ అరెస్టును ఖండిస్తున్న ఎమ్మిగనూరులోని టీడీపీ కార్యకర్తలు



కళ్యాణదుర్గంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



రాయచోటిలో తాళాలు కొడుతూ చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు



దర్శిలో సంతకాల సేకరణ చేపడుతున్న కార్యకర్తలు

# అధినేతకు అండగా కదిలిన పసుపుదండు


నందిగామలో తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు


శింగనమలలో కళ్లకు రిబ్బన్లు కట్టుకుని మోకాళ్లపై నిలబడి ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు


జగ్గయ్యపేటలో నిరాహార దీక్ష చేపడుతున్న వారికి సంఘీభావం తెలుపుతున్న నెట్టెం రఘురామ్, శ్రీరామ్ తాతయ్య


ఆదోనిలో శ్రేణులతో కలిసి చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్న మీనాక్షినాయుడు


కోనసీమ జిల్లా ముమ్మిడివరంలో చంద్రబాబుకు మద్దతు తెలియజేస్తున్న నేతలు


రావులపాలెంలో బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో మహిసాసుర మర్ధిని వేషధారణతో నిరసన తెలుపుతున్న చిత్రం


నూజివీడులో ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న కార్యకర్తలు


తాపీకూలీలతో కలిసి ఏలూరులో నిరసన తెలుపుతున్న బడేటి చంటి



బనగానపల్లెలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న బీసీ జనార్ధన్ రెడ్డి


అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు


శ్రీకాకుళంలో గుండ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపడుతున్న కార్యకర్తలు


ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో సిల్క్ డెవలప్‌మెంట్‌లో చోటుచేసుకున్న వాస్తవాలను ప్రజలకు వివరిస్తున్న శ్రేణులు



రాజంపేట పట్టణంలో శ్రేణులతో కలిసి నిరసన తెలుపుతున్న బత్యాల చంగల్ రాయుడు


విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న బొండా ఉమా


శ్రీకాకుళం పట్టణంలో కలమట సాగర్ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న కార్యకర్తలు

చైతన్యరథం

# అధినేతకు అండగా కదిలిన పసుపుదండు



పెనమలూరులో శ్రేణులతో కలిసి కాగడాల ర్యాలీ చేపడుతున్న బోడే ప్రసాద్



గోపాలపురంలో కార్యకర్తలతో కలిసి నిరాహార దీక్ష చేపడుతున్న మద్దిపాటి వెంకటరాజు



నంద్యాలలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన శ్రేణులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డి



పెదకూరపాడులో చేతికి సంకెళ్లు వేసుకుని నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్



గుంటూరులో చంద్రబాబుకు మద్దతుగా కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న కోవెలమూడి రవీంద్ర కుమార్



నెల్లూరులో చంద్రబాబుకు మద్దతుగా దీపాలు వెలగించి సంఘీభావం తెలుపుతున్న కార్యకర్తలు



చంద్రబాబుకు మద్దతుగా రిలే నిరాహార దీక్ష చేపట్టిన పాట్లూరి దక్షిత్



ఒంగోలులో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న జనార్దన్



వేమూరులో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు



తాడికొండలో మహిళల రిలే నిరాహార దీక్ష



సంతనూతలపాడులో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



శ్రీకాకుళంలో శ్రేణులతో కలిసి నిరసన ర్యాలీ చేపడుతున్న గౌతు శిరీష తదితరులు



మడకశిరలో శ్రేణులతో కలిసి పాదయాత్ర చేపడుతున్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న



కాకినాడ సామర్లకోటలో జలదీక్ష చేపడుతున్న కార్యకర్తలు



కాకినాడ జెఎన్‌టీయూలోని సిల్క్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను సందర్శించిన టీడీపీ నేతలు

## భారత్‌లోని 40 మంది

# దౌత్యవేత్తలను తొలగించాలని అల్టిమేటం జారీ

- ఢిల్లీలో కెనడాకు చెందిన 62 మంది దౌత్య సిబ్బంది
- అక్టోబర్ 10లోగా పూర్తి చేయాలని గడువు విధింపు



ఢిల్లీ: భారత్, కెనడా దౌత్యపరమైన వివాదంలో మరో కీలకపరిణామం చోటు చేసుకుంది. భారత్‌లోని కెనడా దౌత్య సిబ్బంది సంఖ్యను తగ్గించుకోవాలని ఆ దేశానికి కేంద్రం అల్టిమేటం జారీ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం మన దేశంలో ఉన్న కెనడా దౌత్యవేత్తల్లో 40 మందిని ఉపసంహరించుకోవాలని ఆ దేశానికి కేంద్రం తెలిపిందని ఫైనాన్షియల్ టైమ్స్ ఓ కథనాన్ని ప్రచురించింది. ఈ ప్రక్రియను అక్టోబర్ 10లోగా పూర్తి చేయాలని గడువు విధించిందంట. ఆ తర్వాత కూడా భారత్‌లో అధిక సంఖ్యలో కెనడా దౌత్య సిబ్బంది ఉంటే వారికి దౌత్య పరమైన రక్షణను తొలగిస్తామని హెచ్చరించినట్లు సదరు కథనంలో ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొంది. కాగా ప్రస్తుతం ఢిల్లీలో కెనడాకు చెందిన 62 మంది దౌత్య సిబ్బంది ఉన్నారు. వారిలో 41 మందిని వెనక్కి పిలిపించుకోవాలని కెనడాకు భారత్ సూచించింది. అయితే ఇప్పటివరకు ఈ వార్తలపై ఇటు భారత్ నుంచి కానీ, అటు కెనడా నుంచి కానీ ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.

కాగా దౌత్యసిబ్బంది సంఖ్య విషయంలో సమానత్వం ఉండాల్సిన అవసరముందని గతంలోనూ కెనడాకు భారత్ సూచించింది. ఇటీవల ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యపై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే ఢిల్లోని కెనడా దౌత్యవేత్తల సంఖ్య అంశాన్ని కూడా ప్రస్తావించింది. ఒట్టావాలోని భారత దౌత్య సిబ్బందిదో పోలిస్తే ఢిల్లీలోని కెనడా దౌత్య సిబ్బంది సంఖ్య చాలా ఎక్కువగా ఉందని పేర్కొంది. ఆ సమయంలోనే దానిని సమాన స్థాయికి తీసుకు రావాలని కెనడాకు భారత్ స్పష్టం చేసింది. కాగా ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ పాత్ర ఉందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలతో రెండు దేశాల మధ్య వివాదం మొదలైన సంగతి తెలిసిందే.

ఆ తర్వాత రెండు దేశాల మధ్య ఇప్పటివరకు అనేక కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. కెనడా ప్రధాని ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. కెనడాలోని భారత దౌత్యవేత్తపై నిషేధం విధించగా.. భారత్ కూడా ఢిల్లోనీ కెనడా దౌత్యవేత్తను బహిష్కరించింది. ఆ తర్వాత కెనడా వాసులకు భారత్ వీసాలను కూడా నిలిపివేసింది. తాజాగా ఢిల్లీలోని దౌత్యవేత్తల సంఖ్యను తగ్గించాలని కెనడాకు అల్టిమేటం జారీ చేసింది. భవిష్యత్‌లో ఈ వివాదం ఇంకా ఎలాంటి పరిస్థితులకు దారి తీస్తుందో చూడాలి. మరోవైపు ఈ వివాదంలో ప్రపంచదేశాలన్నీ భారత్‌కు మద్దతుగా నిలుస్తున్నాయి.

# నాందేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో మరో ఏడుగురు మృతి



నాందేడ్ : మహారాష్ట్రలోని నాందేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణాల సంఖ్య పెరుగుతోంది. సోమవారం 24 గంటల వ్యవధిలో 12 మంది చిన్నారుల సహా 24 మంది చనిపోగా అర్ధరాత్రి మరో ఏడుగురు చనిపోయారు. వీరిలో నలుగురు చిన్నారులు ఉన్నారు. దీంతో ఈ ఆసుపత్రిలో గడిచిన రెండు రోజుల్లో చనిపోయిన రోగుల సంఖ్య 31కి చేరుకుంది. ఈ ఘటనపై విచారణకు మహారాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. అయితే ఈ మృతుల వెనుక ప్రభుత్వ వైఫల్యం ఉందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తున్నాయి. మందుల కొరతతో మరణాలు సంభవించినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ ఆరోపణలను ఆసుపత్రి డీన్ శంకర రావు చవాన్ ఖండిరచారు. కొందరు రోగులు పాము కరిచి చనిపోయినట్లు తెలిపారు. కొందరు ఉద్యోగులను బదిలీ చేయడంతో రోగులకు సకాలంలో సేవలు అందించడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని చెప్పారు.

### డీన్ చేత టాయ్‌లెట్ కడిగించిన ఎంపీ

మహారాష్ట్రలోని నాందేడ్ ప్రభుత్వాసుపత్రిలో 48 గంటల్లో 31 మరణాలు సంభవించడం దుమారం రేపుతుండగా, అపరిశుభ్రతతో నిండిన ఆసుపత్రిలోని టాయ్‌లెట్‌ను అక్కడి డీన్ చేత కడిగించారు. అధికార శివసేన ఎంపీ ఆదేశించడంతో డీన్ ఈ పనికి దిగక తప్పలేదు. శంకర్‌రావ్ చవాన్ ప్రభుత్వాసుపత్రిలో చిన్నారులతో సహా పదుల సంఖ్యల్లో మరణాలు సంభవించడంతో మహారాష్ట్ర సర్కార్ అప్రమత్తమైంది. దీంతో శివసేన ఎంపీ హేమంత్ పాటిల్ మంగళవారం నాడు పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు ఆసుపత్రికి వెళ్లారు. అక్కడి టాయిలెట్ దుర్గంధంతో నిండిపోవడంతో ఆగ్రహానికి గురైన ఎంపీ వెంటనే ఆసుపత్రి డీన్ శ్యామ్‌రామ్ వాకొడేను టాయ్‌లెట్ కడగమంటూ ఆదేశించారు.



దీంతో ఆయన చీపురుకట్టు తీసుకుని టాయెలెట్ శుభ్రం చేయగా, ఎంపీ వాటర్ పైప్‌తో నీటిని కొట్టడం వీడియోలో చిక్కింది. సిబ్బంది అందరూ చూస్తుండగానే టాయ్‌లెట్‌ను డీన్ శుభ్రం చేశారు.

## హిందువులను విభజించేందుకే

# కాంగ్రెస్ కులగణన డిమాండ్

- విరుచుకుపడ్డ ప్రధాని మోడీ



ఢిల్లీ : ఎక్కువ మంది జనాభా ఉన్న వారికి ఎక్కువ హక్కులుండాలని, దేశవ్యాప్తంగా కులగణన జరపాలని కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ చేస్తున్న డిమాండ్‌పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విరుచుకుపడ్డారు. హిందువులను విభజించడం ద్వారా దేశాన్ని ధ్వంసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని తప్పుపట్టారు.

ఛత్తీస్‌గఢ్ లోని బస్తర్ జిల్లా జగదల్‌పూర్‌లో మంగళవారంనాడు జరిగిన ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కొత్త పల్లవి అందుకుందన్నారు."జనాభాలో ఎక్కువ శాతం ఉన్న వారికి ఎక్కువ హక్కులుండా లంటూ కాంగ్రెస్ నేతలు కొత్త ట్యూన్ అందు కున్నారు. దేశంలో పేదల జనాభానే ఎక్కువని నేను చెప్పదలచుకున్నాను. దేశంలో ఎక్కువ జనాభా ఎవరైనా ఉన్నారంటే వాళ్లు పేదలే. వాళ్ల సంక్షేమమే నా లక్ష్యం" అని మోదీ అన్నారు. దేశ వనరుల్లో తొలి హక్కు మైనారిటీలకేనని, అందులో ముస్లింలకే తొలి రైట్ అని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనేవారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ జనాభా ప్రాతిపదికగానే హక్కులు, వాటాలు అంటోందని ఆయన తెలిపారు. ఆ ప్రకారం మైనారిటీల హక్కులను ఊడలాక్కోవాలని కాంగ్రెస్ కోరుకుంటోందా? జనాభా ఆధారంగానే హక్కులు నిర్ణయించాల్సి వస్తే అన్ని హక్కుల కోసం అత్యధిక జనాభా కలిగిన హిందువులు ముందుకొస్తారా? అని మోదీ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ వ్యక్తులు నడపడం లేదని, సీనియర్ నేతలు మిన్నకుంటున్నారని, ఇదేమిటని ప్రశ్నించడం లేదని, కనీసం మాట్లాడే ధైర్యం కూడా చేయడం లేదని అన్నారు. కాంగ్రెస్ ఇప్పుడు ఔట్ సోర్సింగ్ బాట పట్టిందని విమర్శించారు.

## న్యూస్‌క్లిక్ పోర్టల్‌పై విస్తృతంగా సోదాలు




- చైనా నుంచి నిధులు వస్తున్నాయనే ఆరోపణలు
- ఏచూరి ఇంట్లోనూ తనిఖీలు

ఢిల్లీ : చైనా నుంచి నిధులు అందుతున్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్ న్యూస్‌క్లిక్‌పై ఢిల్లీ పోలీసులు విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఒకేసారి 500 మంది పోలీసులు వందకు పైగా ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. మంగళవారం ఉదయం ఆరు గంటలకు ప్రారంభమైన ఈ సోదాల్లో పెద్ద ఎత్తున ఎలక్ట్రానిక్ పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఈ సోదాలను ఢిల్లీ పోలీసులు అత్యంత రహస్యంగా ఉంచారు. అర్ధరాత్రి రెండు గంటలకే అందరూ సమావేశమయ్యారు. కిందిస్థాయి అధికారుల వద్ద నుండి ఫోన్లను తీసేసుకున్నారు. ఉదయం ఆరు గంటలకు ఏక కాలంలో సోదాలు ప్రారంభించారు. అయితే ఇప్పటి వరకు ఎవర్నీ అరెస్ట్ చేయలేదు. కాగా న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు, అందులో పని చేసే సీనియర్ జర్నలిస్టులను ప్రశ్నించే నిమిత్తం స్పెషల్ సెల్‌కు తీసుకొచ్చినట్లు మీడియా కథనాలు వెలువడ్డాయి.

ఏచూరి నివాసంలోనూ సోదాలు

ఢిల్లీలోని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి నివాసంలోనూ సోదాలు నిర్వహించారు. ఆయన సిబ్బందిలో ఒకరైన శ్రీనారాయణ్ కుమారుడు సుమిత్‌కుమార్ న్యూస్‌క్లిక్‌లో పనిచేస్తున్నారు. ముంబయిలోని తీస్తా సెతల్వాద్ ఇంట్లోనూ సోదాలు చేశారు. ఈ సోదాల్లట పెద్ద ఎత్తున ల్యాప్‌టాప్‌లు, మొబైళ్లు స్వాధీనం చేసుకున్నారు. కాగా ఇండియా కూటమి నేతలను ఈ సోదాలను తప్పుపట్టారు. బీహార్ కులగణన నివేదికపైన చర్చ జరక్కుండా పక్కదారి పట్టించేందుకే న్యూస్‌క్లిక్‌పై దాడులు జరుపుతున్నారని విమర్శించారు. ఈ దాడులపై కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ స్పందించారు. దర్యాప్తు సంస్థలు స్వతంత్రమైనవని, చట్ట ప్రకారం అవి పనిచేస్తాయని చెప్పారు.

న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి నిధులు అందుతున్నాయని న్యూయార్క్ టైమ్స్ లాంటి అమెరికా పత్రికలు కథనాలు ప్రచురించాయి. అమెరికా మిలియనీర్ నెవిల్లే రాయ్ సింగం, ఆయనకు చెందిన న్యూస్‌క్లిక్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ చైనాకు ప్రమాదకర సాధనాలని పేర్కొన్నాయి. ఈ క్రమంలోనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) న్యూస్‌క్లిక్ ఆఫీసులు సోదాలు నిర్వహించింది. ఈ పోర్టల్‌కు సంబంధించిన కొన్ని ఆస్తులను కూడా అటాచ్ చేసింది. ఈ దర్యాప్తు సంస్థ ఇచ్చిన సమాచారం ఆధారంగానే కేసు నమోదు చేసి ఢిల్లీ పోలీసులు సోదాలు నిర్వహించారు.

## హైడ్రోజన్ బస్సులో టెస్ట్ డ్రైవ్‌కు వెళ్లిన నితిన్ గడ్కరీ



ఢిల్లీ : కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హైడ్రోజన్ బస్సులో టెస్ట్ డ్రైవ్‌కు వెళ్లారు. ఆయన ప్రస్తుతం చెక్ రిపబ్లిక్ పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. అక్కడ ప్రేగ్‌లో నిర్వహించిన 27వ వరల్డ్ రోడ్ కాంగ్రెస్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అత్యంత అధునాతన సాంకేతికతో అభివృద్ధి చేసిన హైడ్రోజన్ ఫ్యూయల్ బస్సులో ప్రయాణించారు. బస్సును పూర్తిగా పరిశీలించి అందుకు సంబంధించిన వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను గడ్కరీ సోషల్ మీడియాలో షేర్ చేశారు. కాగా, హైడ్రోజన్ ఫ్యూయల్ బస్సులు హైడ్రోజన్ వాయువును వాడుకొని విద్యుత్‌ను ఉత్పత్తి చేసు కొంటాయి.

## బాంబే మార్కెట్‌లో భారీ అగ్ని ప్రమాదం

సూరత్ : గుజరాత్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సూరత్ నగరంలోని బాంబే మార్కెట్‌లో మంగళవారం ఉదయం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దాంతో పోలీసులు అగ్నిమాపక సిబ్బందితో కలిసి హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ఫైరింజన్‌ల సాయంతో మంటలను ఆర్పేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు. ఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని చెప్పారు.


ఒక్క ఆధారం కూడా లేకుండా
నిజాయితీని
నిర్బంధించి
25 రోజులు
అక్టోబర్ 03, 2023